ప్రజాశక్తి

ఆదివారం 23 నవంబర్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

ఖజానాను కరిగించేస్తున్నారు..!

- విఎంసి కార్పొరేటర్ల విజ్ఞాన యాత్ర టికెట్లకు రూ.5 లక్షలు
- యాత్ర రద్దయ్యి రెండు వారాలు
- ఖర్చు చేసిన డబ్బులు తిరిగొచ్చేనా?
- ఆరు మాసాలు కాకుండానే మరలా యాత్రపై విమర్శలు



ప్రజాశక్తి-విజయవాడ

విఎంసి ఖజానాకు ఎకౌంట్‌బులిటీ లేకుండా పోయింది. పప్పుబెల్లాలా నగరపాలక సంస్థ డబ్బును కరిగించేస్తున్నారు. అత్తసొమ్ము అల్లుడు దానం చేసిన చందంగా అధికార, ప్రతిపక్ష కార్పొరేటర్లు, అధికారుల వ్యవహారశైలి ఉంది. ఈ నెల 6వ తేదీ నుంచి 21వ తేదీ వరకు పూనా తదితర పలు కార్పొరేషన్లు, ఇతర పర్యాటక, ప్రార్ధనా స్థలాలను కార్పొరేటర్లు సందర్శించేందుకు విజ్ఞానయాత్రకు రూపకల్పన చేశారు. నగరంలోని 64 మంది కార్పొరేటర్లలో 29 మంది అధికార వైసిపి, 15 మంది టిడిపి కార్పొరేటర్లతో పాటు ఐదుగురు ఆఫీసు స్టాఫ్ మొత్తం 49 మంది వెళ్లేందుకు అన్నీ సిద్ధం చేశారు. అయితే అర్ధాంతరంగా విజ్ఞానయాత్ర రద్దుపై నేటికీ ఏ ఒక్కరిలో స్పష్టత లేదు. ముందస్తుగా విఎంసి డబ్బులు రూ.5 లక్షలు ట్రావెల్స్ కాంట్రాక్టర్ దొడ్ల హేమంత్‌కు విమాన టికెట్లు, ఇతర వాటి కోసమని చెక్కు రూపంలో ఇచ్చారు. ఈ డబ్బుతో టూర్‌కెళ్లాలనుకున్న 49 మందికి మూడు రోజుల ముందుగా టికెట్స్‌ను కాంట్రాక్టర్ హేమంత్ బుక్ చేశారు. తక్కువ ధర, అందరికీ ఎవైలబుల్‌గా టికెట్స్ కావాలంటే సాధారణంగా టూర్ బయలుదేరడానికి రెండు వారాల ముందుగానే ఫ్లైట్ టికెట్స్‌ను బుక్ చేయాల్సి ఉండగా, కేవలం మూడు రోజులు మాత్రమే గడువు ఉండటంతో విజయవాడ (గన్నవరం), రాజమండ్రి నుంచి విమాన టికెట్స్‌ను అతి కష్టంపై బుక్ చేయాల్సి వచ్చింది. టూర్‌లోని మిగిలిన అవసరాల కోసం మిగిలిన డబ్బును డ్రా చేయాలనే సమయంలో కేవలం ఒక రోజు ముందు టూర్ అర్ధాంతరంగా రద్దు అయ్యింది. అయితే విమాన టికెట్లకు ఖర్చు చేసిన డబ్బులకు ఎవరు బాధ్యులని పలువురు ప్రశ్నిస్తున్నారు. కార్పొరేటర్ల విజ్ఞాన యాత్రకు సుమారు రూ.70 లక్షలకు పైగా బడ్జెట్ కేటాయించి, ఆ మేరకు విఎంసి జనరల్ నిధుల నుంచి ఖర్చు చేయాలని నిర్ణయించారు. అయితే అసలు టూర్‌ను ప్లాన్ చేసిందెవరు? ఎవరు అనుమతించారు? చివరిలో టూర్ అర్ధాంతరంగా రద్దు కావడానికి కారకులెవరు? 15 రోజల పాటు సాగే ఈ యాత్రకు భారీ మొత్తంలో ఖర్చు అయ్యే సమయములో ప్రభుత్వం నుంచి ముందస్తుగా అనుమతి ఉందా? కనీసం సమాచారం పంపించారా? సమాచారం ప్రభుత్వం దాకా వెళ్లకపోయినా... స్థానిక టిడిపి ప్రజాప్రతినిధులకు తెలుసా? ఒక వేళ తెలిసినా...వారు కమిషనర్‌పై చివరి దశలో తీసుకొచ్చిన ఒత్తిడి మేరకు యాత్ర రద్దు అయ్యిందా? ఇదే నిజమైతే అధికార కూటమికి చెందిన 15 మంది కార్పొరేటర్లు కూడా యాత్ర వెళ్లడానికి సిద్ధపడి వారం, పది రోజుల ముందుగానే వారి ఆధార్ కార్డులను యాత్ర నిర్వహుకులకు ఎలా ఇచ్చారు? ప్రజాప్రతినిధులకు, టిడిపి కార్పొరేటర్ల మధ్య సమన్వయం లోపించిందా? అనే ప్రశ్నలు పలువురి నుంచి వినిపిస్తున్నాయి. విఎంసి ప్రజాధానాన్ని భారీ మొత్తంలో ఖర్చు చేసి ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆయా (మిగతా 2లో)

సభలో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

కళాకారుల సేవలు దేశ ఔన్నత్యానికి ప్రతీకలు

- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ
- జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ

కవులు, రచయితలు, కళాకారులు అందిస్తున్న సేవలు దేశ ఔన్నత్యానికి ప్రతీకలని, వారిని ప్రోత్సహించడంలో ప్రజలు భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక, సంస్కృతి సమితి, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ, కౌహాన్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి కలెక్టర్ శనివారం ప్రారంభించారు. అనంతరం పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ల నారాయణరావు అధ్యక్షతన జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో మసకబారుతున్న కళలు, సాంస్కృతిక కళా సంపదను పరిరక్షించాలన్నారు. భావితరాలకు అమూల్యమైన వారసత్వ సంపదగా వాటిని అందించేందుకు కవులు, రచయితలు, కళాకారులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కథలు, కవితలు, కార్టూన్‌ల పోటీలను నిర్వహించిన మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ కన్వీనర్ కలిమిశ్రీని అభినందించారు. ఎంఎల్‌ఎ బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన ఎన్‌టి రామారావు స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు సాంస్కృతిక రంగానికి ప్రాధాన్యతనిచ్చి కవులు, (మిగతా 2లో)

న్యూరో వైద్య విధానాలపై సదస్సు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ఆంధ్రప్రదేశ్ న్యూరో సైంటిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని సిద్ధార్థ వైద్య కళాశాలలో శనివారం 'న్యూరో సర్జరీ' అనే అంశంపై వైద్య సదస్సు శనివారం ప్రారంభమైనది. రెండు రోజుల పాటు జరగనున్న సదస్సును డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్, డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. డాక్టర్ రఘునందన్ మాట్లాడుతూ వైద్య రంగంలో ఎప్పటికప్పుడు ఆధునిక మార్పులు వస్తాయని, వాటిని యువ వైద్యులు తెలుసుకోవాలని అన్నారు. విజయవాడ నగరంలో సిద్ధార్థ ప్రభుత్వ వైద్య కళాశాల న్యూరో వైద్య సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సదస్సులో న్యూరో సర్జరీ, న్యూరో వైద్య విధానంలో వస్తున్న కొత్త అంశాలు, నూతన చికిత్సా పద్ధతుల గురించి పలువురు వైద్యులు వైద్య విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ వైద్య కళాశాల న్యూరో సర్జరీ విభాగాధిపతి డాక్టర్ ఐ.బాబ్జీ శ్యామ్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.వై.రావు, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్ రద్దయ్యేంత వరకు పోరాటం

- విజయవాడలో కార్మిక సంఘాల నిరసన
- ఉత్తర్వు కాపీలు దహనం

లెనిన్ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న కార్మిక సంఘాల నేతలు

ప్రజాశక్తి-విజయవాడ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికవర్గానికి మరణ శాసనమేనని, వాటిని రద్దు చేసేంత వరకు రాజీలేని పోరాటం చేయాలని కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. లేబర్ కోడ్స్‌ను కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఎన్‌టిఆర్ జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్లు, ఉద్యోగ, కార్మిక సంఘాలు శనివారం లెనిన్ సెంటర్‌లో నిరసన తెలిపాయి. ఈ సందర్భంగా నాలుగు లేబర్ కోడ్స్ అమలు ఉత్తర్వు కాపీలను నాయకులు దహనం చేశారు. (మిగతా 2లో)

జానపద నృత్యాలు అదరహో...

వార్త 8లో

భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిన ప్రదర్శనలు

క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట : మంత్రి కొల్లు

... వార్త 5లో

రైతులు, కౌలురైతుల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన

... వార్త 7లో

భాష్యం బ్లూమ్స్‌లో స్పోర్ట్స్ మీట్

విజయవాడ: నేటి ఆధునిక యుగంలో ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని, దీనిని అధిగమించడానికి శారీరక శ్రమ ఎంతో అవసరమని ఇందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ జి.సమరం అన్నారు. పోరంకి భాష్యం బ్లూమ్స్ క్యాంపస్‌లో శనివారం జరిగిన ఇంటర్ హౌస్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ సమరం మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడిని జయించడానికి క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు, క్రీడా స్ఫూర్తి పెంపొందించబడతాయన్నారు. విద్యార్థులు జంక్ ఫుడ్‌లకు దూరంగా ఉండాలని, దీనివల్ల చిన్న వయసులోనే బిపి, మధుమేహం, ఊబకాయం వంటి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. విచ్చలవిడిగా సామాజిక మాధ్యమాలు, మొబైల్ ఫోన్ల వాడకం ద్వారా కుటుంబ బాంధవ్యాలు విచ్ఛిన్నమవుతున్నాయన్నారు. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా ఆరోగ్యం అందరి సొంతమవుతుందన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపుతున్న భాష్యం విద్యాసంస్థల కృషి అభినందనీయమని కొనియాడారు. తొలుత స్పోర్ట్స్ మీట్, భాష్యం బ్లూమ్స్ జెండాలను ఆవిష్కరించి క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఓపెన్ పరేడ్లో భాష్యం బ్లూమ్స్ విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల క్రీడా పోటీలు ఆద్యంతం వీక్షలకులను అలరించాయి. అనంతరం క్రీడల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాష్యం బ్లూమ్స్ విజయవాడ జెడ్ఈఓ జోషి, గుంటూరు భాష్యం బ్లూమ్స్ జెడ్ఈవో వరలక్ష్మి, విజయవాడ భాష్యం బ్లూమ్స్ క్యాంపస్ ప్రిన్సిపాల్ మహాలక్ష్మి పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరం

ప్రజాశక్తి–నందిగామ: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పెద్దవరం గ్రామంలో ఉచిత గర్భకోస వ్యాధుల పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ పాడి పరిశ్రమను లాభ సాటిగా మార్చడానికి రైతులు యాజమాన్య పదతులను పాటించాలని కోరారు. దూడలు మరణించకుండా సమయానికి నట్టాల నివారణ మందు వేయాలని, దూడ బరువులో 10 శాతం పాలను ఇస్తూ దూడలను సంరక్షించుకోవాలని, యదకురాని పశువులను సరి అయిన మోతాదులో మిన్ మిక్స్ , దాణా అందించాలని కోరారు. యదను గుర్తించి సరైన సమయానికి ఫలప్రదమైన ఎస్ఎస్ ఎస్ ఇవ్వాలని, తద్వారా పాడి పరిశ్రమలో పెయ్య దూడల సంఖ్యను పెంచుకుంటూ పాడి పరిశ్రమను లాభ సాటిగా మలుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సంచాలకులు వెస్లీ, సర్పంచ్ దేవి, ఎంపిటిసి నాగేశ్వరరావు, సహాయ సంచాలకులు బి.వెంకట్రావు, కృష్ణమూర్తి, పశు వైద్యాధికారి చంద్రశేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

లేబర్ కోడ్స్ రద్దయ్యేంత వరకు పోరాటం

ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి కె.దుర్గారావు, ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి మూలే సాంబశివరావు అధ్యక్షత వహించగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఆర్.రవీంద్రనాథ్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను హరించి వేసే నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఉద్యమాలను ఉధృతం చేయాలని, దీనిలో భాగంగా ఈ నెల 26న దేశ వ్యాప్తంగా జరిగే ఆందోళనలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. లేబర్ కోడ్స్ అమలు వల్ల ఇప్పటి వరకు పోరాటాల ద్వారా కార్మికవర్గం సాధించుకున్న 29 కార్మిక చట్టాలు హరించబడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లు పారిశ్రామిక వేత్తలకు, కార్పొరేట్లకు ఉపయోగపడేటట్లు ఉన్నాయన్నారు. లేబర్ కోడ్‌లు అమలైతే ఉద్యోగ భద్రత, పని భద్రత లేకుండా పతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి, ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి పి.పోలారి, వైఎస్ఆర్‌టియు రాష్ట్ర కన్వీనర్ పి.గౌతంరెడ్డి, టియుసిఐ ఎం ప్రసాద్‌బాబు, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, మెడికల్ రిప్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యువి కృష్ణయ్య, ముఠా వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాములు, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఇవిఎల్ నరసింహారావు, సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు ఎంవి సుధాకర్, పశ్చిమ, తూర్పు సిటీల కార్యదర్శులు ఇవి నారాయణ, ఎన్ నాగేశ్వరరావు, ఎఐటియుసి నగర అధ్యక్షులు వీరాంజనేయులు, నాయకులు కె రమణ తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల సేవలు దేశ ఔన్నత్యానికి ప్రతీకలు

రచయితలు, కళాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సాంస్కృతిక శాఖకు మరిన్ని నిధులను కేటాయించి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కళా రంగానికి మరింత వైభవాన్ని తీసుకువచ్చేలా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పోటీలో గెలుపొందిన కార్టూన్ల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆలరించాయి. ఈ కార్యక్రమంలో ఏపి సృజనాత్మక, సంస్కృతి సమితి సిఇఓ రేగుళ్ల మల్లికార్జున రావు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, ప్రసిద్ధ రచయిత డా.ఇండ్ల రామసుబ్బారెడ్డి, ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు మంజులూరి కృష్ణకుమారి, కృష్ణాజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డా.జి.వి.పూర్ణచంద్, సాహితీ ఫౌండేషన్ చైర్మన్ చిన్ని నారాయణరావు, పుట్ట సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఖజానాను కరిగించేస్తున్నారు..!

నగరాలు చుట్టి వచ్చిన కార్పొరేటర్ల బృందం, ఖాళీ ఖజానా నేపథ్యంలో మరలా ఆరు మాసాల వ్యవధిలోనే యాత్రకు వెళ్లాలని ప్లాన్ చేసిన వారు ఎవరు? దీనిలో అధికారుల పాత్ర ఏమిటి? కమిషన్లకు కక్కుర్తి పడి చేసే ఇటువంటి వ్యవహారాల వల్ల చివరకు భారం మోయాల్సిన ప్రజలకు జవాబుదారీ ఎవరు వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. పన్నుల భారాన్ని ప్రజలపై మోపుతూ, నగరాభివృద్ధికి నిధులు కేటాయించకుండా యాత్రల కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని విమర్శిస్తున్నారు.

హిడ్మా ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ

రాష్ట్ర న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బాషా డిమాండ్

ప్రజాశక్తి–విజయవాడ: మవోయిస్టు అగ్రనేత హిడ్మాతో పాటు అతని సహచరిణి రాజ్జె, ఇతర మావోయిస్టుల ఎన్‌కౌంటర్ వ్యవహారం పలు సందేహాలు, అనుమానాలకు తావిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి, ప్రజల సందేహాలను నివృత్తి చేయాలని రాష్ట్ర న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఎకె బాషా డిమాండ్ చేశారు. బెజవాడ బార్ అసోసియేషన్ (బిబిఎ) ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న హిడ్మా విజయవాడ నగరంలోని ఒక హాస్పిటల్‌లో చేరి, వైద్యసేవలు పొందుతున్న సమయములో ఈ నెల 15న పోలీసులు హిడ్మాను తీసుకెళ్లి బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పెద్దఎత్తున ప్రచారం జరుగుతుందన్నారు. కేంద్ర హోమ్ మంత్రి ఇచ్చిన పిలుపునందుకొని దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలతో పాటు మన రాష్ట్రంలో కూడా నక్సలైట్లు ప్రభుత్వానికి లొంగిపోయారని అన్నారు. ఈ తరుణంలో హిడ్మా ఎన్‌కౌంటర్ పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది, మానవ హక్కుల నేత బాలన్ మాట్లాడుతూ మారేడుమిల్లిలో చోటుచేసుకున్న ఎన్‌కౌంటర్‌లో పోలీసులు సుప్రీంకోర్టు ఆదేశాలు, సూచనలను పాటించలేదని పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్ చేసిన పోలీసులు, దానిని చేయమని ఆదేశాలిచ్చిన సంబంధిత అధికారులందరూ కూడా శిక్షార్హులేనని అన్నారు. ఇటువంటి బూటకపు ఎన్‌కౌంటర్ హత్య కిందకే వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయవాదుల సంఘం, మానవ హక్కుల చైర్మన్ పిచ్చుక శ్రీనివాస్, బెజవాడ మానవ హక్కుల సంఘం కన్వీనర్ వేముల రవీంద్రనాథ్, న్యాయవాదులు సతీష్‌బాబు, ప్రజా సంఘాల నాయకులు రాంప్రసాద్, టి.ఆంజనేయులు పాల్గొన్నారు.

స్కాట్ స్ప్రైన్‌లో సైన్స్ సింపోజియం ప్రారంభం

ప్రజాశక్తి–ఎడ్యుకేషన్: విజయవాడ కానూరు నందుగల స్కాట్ స్ప్రైన్ అంతర్జాతీయ పాఠశాల నందు శనివారం స్కాట్ స్ప్రైన్స్ సింపోజియం 2025 జరిగింది. , ఇస్రో స్పేస్ ఆన్ వీల్స్ సంయుక్తం గా నిర్వహించిన అకడమిక్ ఫేర్ 2025–26 జరిగింది. ఇందులో విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్స్‌తో పాఠశాల ప్రాంగణం అంతా ఒక కొత్త లోకంలోకి వెళ్ళిన్నట్టుగా ఉందని యన్ టి ఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా అన్నారు. విజయవాడలోని స్కాట్ స్ప్రైన్ అంతర్జాతీయ పాఠశాల, రవీంద్ర భారతి సంస్థల చైర్మన్ వీరమాచనేని వంశీ కృష్ణ, డైరెక్టర్ వీరమాచనేని శాంతి, సీఈవో కొడాలి జాహ్నవి, ప్రిన్సిపాల్ ప్రతిమా చలసాని , వైస్ ప్రిన్సిపాల్స్, న్యాయనిర్ణీతలు, ఉపాధ్యాయ బందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక విజ్ఞానంతో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులన్నీ అర్థవంతమైన విషయాన్ని అందించేటటువంటి వాటిగా, సంస్కృతి సంప్రదాయాలను తెలియ చేసేటటువంటి వాటిగా, ఆలోచనాత్మకంగా, సజనాత్మకంగా ఉన్నాయని, అదేవిధంగా ఇస్రో స్పేస్ ఆన్ వీల్స్ కూడా విద్యార్థులకు అందుబాటులో ఉంచటం వల్ల రాకెట్ మోడల్స్‌ను వీక్షించటం, అంతరిక్ష పరిజ్ఞానం పొందటం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ అకడమిక్ ఫేర్‌ని వీక్షించడానికి విచ్చేసిన ప్రతిఒక్కరూ పిల్లల్లో ఉన్న ప్రతిభ గురించి కొనియాడారు.

IN THE COURT OF THE CHAIRMAN M.A.C.T. CUM PRINCIPAL DIST JUDGE AT SURYAPET
O.P. No. 123 of 2024

BETWEEN:-
కూరగంటి లక్ష్మి కాంతం మరియు ఇతరులు
.....పిటిషనర్లు
మరియు
భూక్య రమేష్ మరియు ఇతరులు
.....రెస్పాండెంట్స్

టు R-2
పార్థసారథి ట్రాన్స్‌పోర్ట్స్ Rep: by తూడి సురేందర్‌రెడ్డి R/o: ప్లాటు నెం.152, 1st క్రాస్, 4th రోడ్, జవహార్ ఆటోనగర్, విజయవాడ, కృష్ణా జిల్లా.

పైన తెలిపిన పిటీషనరు పై గౌరవనీయ కోర్టులో సెక్షను166 యం.వి. యాక్టు 1988 మరియు రూల్స్ 455 ఆంధ్రప్రదేవ్ యం.వి. యాక్టు రూల్స్ 1989 ప్రకారం ప్రమాద నష్టపరిహారం గురించి కేసు వేయడమైనది., పై కేసులో మీలోని 2వ వారికి కోర్టు ద్వారా పోస్టుద్వారా పంపిన నోటీసు ముట్టక తిరిగివచ్చినది. పై కేసు మీ హాజరు నిమిత్తం **ది.04-12-2025 న కలదు.** కావున మీరు ఆరోజున పై కోర్టుయందు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని ఉదయం 10:30 గంIIలకు హాజరు కాగలరు. లేనిచో పై కేసు మీ పరోక్షంలో తీర్పు చెప్పబడును.

//కోర్టు వారి అనుమతితో//

గోంద్రాల అశోక్
అడ్వకేట్
సూర్యాపేట
సెల్: 9490569341

Union Bank of India — అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు:
1. మెస్సర్స్ షారోన్ ప్రింటర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమానురాలు శ్రీమతి నందేపు సుభాషిణి, డి.నెం. 2-191, కెటి రోడ్డు, వై.ఎస్.ఆర్. కాలనీ రోడ్డు, జక్కంపూడి కాలనీ, గొల్లపూడి, విజయవాడ-521225. **2. శ్రీమతి నందేపు సుభాషిణి,** భర్త: నందేపు బెంజిమన్, డి.నెం. 42-68-24, ప్లాట్ నెం. 413, బ్లాక్ నెం 17, లూనా సెంటర్ దగ్గర, అజిత్ సింగ్ నగర్, విజయవాడ 520015. **3. శ్రీ నందేపు బెంజిమన్,** డి.నెం. 42-68-24, ప్లాట్ నెం 413, బ్లాక్ నెం 17, లూనా సెంటర్ దగ్గర, అజిత్ సింగ్ నగర్, విజయవాడ-520015.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీమతి నందేపు సుభాషిణి కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్. ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001, సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **ది. 10-10-2019** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ద్వారా అందులో పేర్కొన్న సమయంలోగా బకాయిలు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది. మీరు ఆ నోటీసులో నిర్దేశించిన గడువులోగా దాన్ని పాటించడంలో విఫలం అయినందున అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6/8తో కలిపి **ది. 27-02-2020**న సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఈ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, మీరు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందే బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్నట్లుగా మీరు మీ ఆస్తిని విముక్తి చేసుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తి
విజయవాడ-520015, అజిత్‌సింగ్ నగర్, లూనా సెంటర్ దగ్గర, ఆర్.ఎస్.నెం. 17 లోని కొంత భాగం, ప్లాట్ నెం. 413, డోర్ నెం. 42-68-24లో విస్తీర్ణం 133.33 చ.గజాలలో ఫ్లాట్‌తో కూడిన నివాస భూమి మరియు భవనం (గ్రౌండ్ ఫ్లోర్ + 2 అంతస్తులు). **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం. 412 లోని ఆస్తి, **పడమర:** ఫ్లాట్ నెం. 414 లోని ఆస్తి, **దక్షిణం:** రోడ్డు, **ఉత్తరం:** ఫ్లాట్ నెం. 396 లోని ఆస్తి.

తేది: 19.11.2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

CHANGE OF SURNAME

I, **NALLAGALLA VEERA NARAYANA MURTY** (Old Name) Resident of at Lotus LandMark Sector-1, Road No.8, Plot No.25, Kedareswarpeta, Vijayawada (Urban), N.T.R. District Andhra Pradesh-520003 India. Henceforth I changed my Surname to **NALLAJALLA VEERA NARAYANA MURTY** (New Name) here after My name is known as **NALLAJALLA VEERA NARAYANA MURTY** (New Name) S/o NALLAJALLA SATHI RAJU.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT GANNAVARAM
E.P. No. 21/2023 in O.S. No. 62/2022

Between :
Lamu Koteswara Rao ... Decree Holder
And
Dasi Raja Praveen Rathan
.... Judgement Debtor

To,
Dasi Raja Praveen Rathan, S/o Dasi Suguna Bala Jesu, aged about 33 years, R/o Door No. 6-62, Ambedkar Nagar, Kesarapalli (V), Gannavaram (M), Krishna Dist.

Please take notice that the Decree Holder filed the above execution Petition on the Judgement and Decree passed by the Hon'ble Principal Civil Judge (Junior Division) at Gannavaram in O.S. No. 62/2022 Hon'ble Court Adjourned the matter to 28-11-2025 and you are hereby directed to appear before the Hon'ble Prl. Civil Judge (Junior Division) at Gannavaram at 10-30 AM either in person or through an advocate on 28-11-2025 at 10-30 AM, failing which the matter will be decided in your absence

(By order of the Court)

T.Venkaiah B.A., B.L.,
Advocate,
Sindhura Orchid, Flat No. 105,
Panchayat Office Road, Gannavaram,
Krishna Dist. Cell : 7386568299

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
ఆదివారం 23 నవంబరు 2025

ఆర్ఎంపి వైద్యుల కమిటీ ఎంపిక

ప్రజాశక్తి -పామర్రు : గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్యం తప్ప అధిక వైద్యం చేయరాదని రూరల్ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నందూరు ఉమాశంకర్ పేర్కొన్నారు. స్థానిక చల్లపల్లి రోడ్ లోని ఒక ప్రైవేటు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఎంపి పామర్రు నియోజకవర్గ నూతన కమిటీ ఆవిర్భావం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. హై యాంటీబయాటిక్ వాడరాదని, క్లినికల్ పరీక్షలు రాయకూడదని ఆర్ఎంపి వైద్యులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ పుట్టం శ్రీనివాసరావు, నలహా మండలి చైర్మన్ కోలా వెంకటేశ్వరరావు,గుడే నాగచంద్రశేఖర్, ఈకుర్తి ప్రదీప్ కుమార్, వరసా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ ఆర్ఎంపి వైద్యుల కమిటీ ని ఎన్నుకున్నారు. పామర్రు నియోజకవర్గ ఆర్ఎంపి వైద్యుల నూతన అధ్యక్షుడిగా పోలన అశోక్ కుమార్, కార్యదర్శిగా మోపిదేవి శివశంకర్, కోశాధికా రిగా మైనీడు వెంకటేశ్వరరావు, సభ్యులుగా బి సుబ్రహ్మణ్యం, దారం వెంకటేశ్వరరావు, పాషా జానీ, కే పద్మ, మంతెన ఇంద్రాణి ఎంపికయ్యారు.

స్వామిత్వ సర్వే పరిశీలన

ప్రజాశక్తి-పామర్రు : పామర్రు గ్రామపంచాయతీ పరిధిలోని చాట్ల వానిపురం లో జరుగుతున్న స్వామిత్వ సర్వేను శనివారం ఉయ్యూరు డివిల్ డివో రాజేష్ ఆకస్మికంగా పరిశీలించారు. సర్వే జరుగుతున్న స్థితిని అడిగి తెలుసుకుని స్టాండింగ్ మీటింగ్ నిర్వహించి సర్వేలో ఎటువంటి తప్పులు లేకుండా త్వరితగతిన పూర్తి చేయ్యాలని సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పామర్రు మండల డిప్యూటీ ఎంపీడీవో పి.జనార్దన్ రావు, పామర్రు గ్రామపంచాయతీ కార్యదర్శి అబ్దుల్ సలీం సర్వే సిబ్బంది పాల్గొన్నారు. ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలంలో తొలి వెడతగా ఎంపిక చేసిన ఆరు గ్రామాలలో వారం రోజులలో శనివారం నాటికి స్వామిత్వ సర్వే పూర్తి చేయాలని ఎంపీడీవో దయాల సుహాసిని సూచించారు. మొవ్వ ఎంపీడీవో కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ సర్వేయర్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు నిర్వహిం చిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాలలోని గృహాలు, ఖాళీ స్థలాలకు సంబంధించిన సర్వే నిష్పక్షపాతంగా వివాదరహితంగా నిర్వహించి పూర్తిచేయాలని ఆదేశించారు.డిప్యూటీ ఎంపీడీవో త్రినాథ్, మండల సర్వేయర్ ఏ కిషోర్ బాబు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న దేవాదాయశాఖ ఆర్‌జెసి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామం లో ఉన్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దేవాదాయ ధర్మాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ శనివారం దర్శించు కున్నారు. ఆయనకు ఆలయ సూపరెంట్ అచ్యుత మధుసూదనరావు ఆలయ మర్యాదలతో సత్కరించి, ప్రసాదాలను అందించారు.

ఎంవి కృష్ణారావుకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర మాజీ మంత్రి మండల వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం చిట్టూర్పుగ్రామానికి చెందిన కూటమి నాయకులు కృష్ణారావుకు నివాళులర్పించారు. శనివారం అవనిగడ్డ రాజీవ్ సెంటర్లోని కష్టారావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు.టిడిపి ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు దిరిశం వెంకట్రావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, డిసి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, ఆదినారాయణ పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మాజీ సర్పంచ్ బండి నాంచా రయ్య, జ్యోతి దంపతుల కుమార్తెలు సాయివెన్నెల, సాయివర్షితల పుట్టినరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అన్న దానం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కంకిపాడు అధ్యక్షుడు మద్దుల యుగంధర్‌తో పాటు, జిల్లా ప్రతినిధి బండి జ్యోతి పాల్గొన్నారు.

చిన్నారులపై లైంగిక దాడుల నివారణకు కృషి చేయాలి

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : చిన్నారులపై లైంగిక దాడులకు నియంత్రణకు ప్రతిఒక్కరు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.యుగంధర్ కోరారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో శనివారం చిన్నారులపై లైంగిక దాడుల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ చిన్నారులపై లైంగిక దాడులకు నియంత్రణ పూర్తిగా ముగింపు పలకడం సమాజం బాధ్యతని, ఈ అంశంపై నిరంతర అవగాహనతోనే సమస్య తగ్గుతుం దన్నారు. డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ చైల్డ్ సైకాలజిస్టు రత్నకుమారి చిన్నారులు ఎదుర్కొనే ముప్పులు, ప్రమాదాలను గుర్తించే విధానం, తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు అనుసరించాల్సిన జాగ్రత్తలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్కే అధికారిణి డాక్టర్ హిమబిందు, సోషల్ వర్కర్ అనంత్, సైకాలజిస్ట్ సుబ్రహ్మణ్యం, మహిళా, శిశు సంక్షేమ శాఖ లీగల్ కేర్ ప్రొబేషన్ ఆఫీసర్ శైలజ, వుమెన్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు, పోలీసు సిబ్బంది, విద్యాశాఖ, ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య శాఖ ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా

ధాన్యం కొనుగోళ్లలో దళారుల ప్రమేయం లేకుండా చూడాలి : వర్ల

ప్రజాశక్తి-పామర్రు : ధాన్యం కొనుగోలులో దళారుల ప్రమేయం లేకుండా చూడాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు.పామర్రు మండలం కురుమద్దాలి గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. రైతు నేస్తాలుగా రైతు సేవా కేంద్రాలు పనిచేయాలని, ధాన్యం కొనుగోలులో సమస్యలు రాకుండా చూడాలని రైస్ మిల్లర్లు, రైతుల మధ్యలో ధాన్యం తేమ శాతంలో తేడా వస్తే కస్టోడియన్ ఆఫీసర్ బాధ్యతలు తీసుకొని ఆర్ఎస్కె లో వచ్చిన తేమ శాతాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకోవాలన్నారు. గోని సంచుల కొరత లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలులో అవకతవకలను సహించనన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్ ,పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి

వినతిపత్రం అందిస్తున్న రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటిమిల్లి మండలం, కృత్తివెన్ను మండలాల్లో రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రైతుసంఘం ఆధ్వర్యంలో బంటుమిల్లి ఇన్చార్జి తహసీల్దార్ కాగిత పూర్ణచంద్రరావుకు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా రైతు సంఘం కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారం వెంటనే ఇవ్వాలని, అన్నదాత సుఖీభవ కౌలు రైతులందరికీ ఇవ్వాలని, పీఎం కిసాన్ నిధులు 2019 తర్వాత రిజిస్ట్రేషన్ అయిన రైతులందరికీ కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండలం రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మలిశెట్టి శివరాం ప్రసాద్, లంకదాసుల అజయ్ ఘోష్, రైతుసంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్దన్ రావు, రైతులు గొరిశెట్టి నారాయణ రావు, గొరిశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

పులిగడ్డలో డ్రైనేజీల పరిశుభ్రత

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో డ్రైనేజీలను పరిశుభ్రం చేసే కార్యక్రమం శనివారం చేపట్టారు. పంచాయతీ పరిధిలోని రెండు, మూడు వార్డులలో డ్రైనేజీ నిండిపోయి రోడ్లపై ప్రవహించి అధ్వానంగా ఉన్న పరిస్థితుల్లో గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ దాసరి విజయకుమార్, ఈవో అనిత పంచాయతీ సిబ్బందితో కలసి డ్రైనేజీ నీటిని తొలగించి అందులోని మట్టిని బయటకు తీసి క్లీన్ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్, ఈవోకు ధన్యవాదాలు తెలిపారు.

ట్రాక్టర్లు అందించడం అభినందనీయం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గుడివాడ : గౌతమ్ విద్యాసంస్థల చైర్మన్ కొసరాజు అవినాష్ రూ.20 లక్షల విలువగల చెత్తను సేకరించే 2 ట్రాక్టర్లు, ట్రక్కులను అందించడం అభినందనీయమని ఆయనను ఆదర్శంగా తీసుకుని దాతలు ముందుకు రావాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో గౌతమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలో పారిశుధ్యం మెరుగుదలకు ఉపయోగపడే రూ.20లక్షల విలువగల 2 ట్రాక్టర్లు, ట్రక్కులను గౌతమ్ విద్యాసంస్థల చైర్మన్ అవినాష్ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు తీసుకుంటున్న చర్యల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు పాల్గొన్నారు.

నాటు సారా స్వాధీనం

ప్రజాశక్తి-గూడూరు : ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె వి సుధా కర్ ఆధ్వర్యంలో మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గూడూరు మండలం పోసినవారిపాలెం గ్రామంలో శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. సిరివెళ్ల నాగలక్ష్మికి చెందిన సుమారు 2 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సబ్ ఇన్స్పెక్టర్ ఎం రామ శేషయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

మోపిదేవి ఎస్ఐగా గౌతమ్ కుమార్

ప్రజాశక్తి - మోపిదేవి : మోపిదేవి ఎస్ఐగా పామర్తి గౌతమ్ కుమార్ బాధ్యతలు స్వీకరిం చారు. గుడివాడ వన్ టౌన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న గౌతమ్ కుమార్ శనివారం సాయంత్రం మోపిదేవి ఎస్సైగా బాధ్యతలు చేప ట్టారు. మోపిదేవి ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ గుడివాడ వన్‌టౌన్ స్టేషన్ ఎస్ఐగా బదిలీపై వెళ్లారు. మోపిదేవి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన గౌతమ్ కుమార్ తొలుత మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు.

తండ్రికి కుమార్తె అంత్యక్రియలు

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం నడకుదురు పంచాయతీ పరిధిలోని నాదెళ్ల వారి పాలెం గ్రామానికి చెందిన రైతు నాదెండ్ల వెంకటరమణ (63) ఈనెల 19వ తేదీన కన్నుమూశారు. ఆయనకు భార్య హిమ మాధురి, కుమార్తె ప్రత్యూష ఉన్నారు. యుఎస్‌లో ఉద్యోగం చేస్తున్న నాదెళ్ల ప్రత్యూష గ్రామానికి వచ్చి తండ్రికి అంత్యక్రియలు నిర్వహించింది. ప్రత్యూషతోపాటు బంధువులైన పలువురు మహిళల సైతం అంత్యక్రియలో పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం : డిఎంహెచ్ఓ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలోని ప్రభుత్వ ఆరోగ్యసేవల నాణ్యతను మరింత మెరు గు పరచి ,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. యుగంధర్ తెలిపారు.శనివారం ఆయన మచిలీపట్నం వర్రెగూడెంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపిహెచ్‌సి) ఆకస్మికంగా సందర్శించి, అక్కడి రికార్డులు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు వంటి అంశాలను సమీక్షించారు. అనంతరం శానిటేషన్ చర్యలను పరిశీలించిన ఆయన వ్యాధులను నివారించడంలో పరిశుభ్రతే ప్రధాన ఆయుధమని, ప్రతి స్థాయిలో శానిటేషన్ ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. ఆసుపత్రి పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు, రోగులకు అందించే సేవల్లో ఏవైనా లోపాలుంటే వెంటనే సరిదిద్దాలని సిబ్బందిని ఆదేశించారు.

రావిని పరామర్శించిన విక్కుర్తి

ప్రజాశక్తి-మోపిదేవి : తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరిని ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు శనివారం పరామ ర్శించారు. ఇటీవల రావి రత్నగిరి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న విక్కుర్తి శ్రీనివాస్ మోపిదేవిలోని రావి రత్నగిరి గృహంలో శనివారం సాయంత్రం రత్నగిరిని పరామర్శించి, ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, బర్మా శ్రీనివాసరావు, పులిగడ్డ చంద్ర, బర్మా బుజ్జి, హరికిరణ్ పరామర్శించిన వారిలో ఉన్నారు.

వైసిపి కార్యకర్తల తీరు అన్యాయం

ప్రజాశక్తి-కంకిపాడు : న్యాయవ్యవస్థను శాసించే విధంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రవర్తన ఉందనిరాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరాం ప్రసాద్ గౌడ్ విమర్శించారు. యనమలకుదురు పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాదు నాంపల్లి సిబిఐ కోర్టు దగ్గర జగన్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు ప్రవర్తించిన తీరుపై న్యాయవ్యవస్థ సుమోటోగా కేసు నమోదు చేయాలని కోరారు. ఆరు సంవత్సరాల తర్వాత అక్రమాస్తుల కేసులో ముద్దా యిగా జగన్ కోర్టు వాయిదాకు హాజరైన తీరును ఖండించారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి -విజయవాడ సిటీ : ప్రభుత్వ మెడికల్ కాలేజీల పిపిపి విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వైసిపి విజయవాడ, గుంటూరు పార్లమెంటు ఇంచార్జ్ పోతిన మహేష్ పేర్కొన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వాయిస్ ఆఫ్ మాల మహానాడు అధ్యక్షులు శ్యామ్ ఆధ్వర్యంలో చిట్టినగర్ కూడలి వద్ద సంతకాల సేకరణ శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ పేద విద్యార్థులు డాక్టర్ అవ్వాలనే కలను నిర్వీర్యం చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, వచ్చే ఎన్నికల్లో భూస్థాపితం చేస్తారని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో వాయిస్ ఆఫ్ మాల మహానాడు అధ్యక్షులు శ్యామ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అనుసరిస్తోన్న పీపీపీ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

దేశ స్థితిగతులను మార్చే శక్తి యువతదే

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : దేశ స్థితి గతులను మార్చే శక్తి యువతరానికే ఉందని కదిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.విష్ణు ప్రకాష్ అన్నారు. కెబిఎన్ కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యాన శనివారం 'పాలిటిక్స్ ఇన్ ప్రజెంట్ సినారియో' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సదస్సులో ముఖ్య అతిథిగా విష్ణు ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రస్తుత రాజకీయాలు జీవితంలోని ప్రతి అంశంపై ప్రభావం చూపిస్తున్నాయని, ప్రభుత్వ నిర్ణయాలు విద్య, ఉపాధి, ఆరోగ్య, ఆర్థిక తదితర రంగాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయో విద్యార్థులు అవగాహన చేసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో సమాచార ప్రవాహం పెరిగినప్పటికీ, నిజం, అబద్ధం మధ్య తేడా గుర్తించడం, అవగాహనతో రాజకీయ నిర్ణయాలు తీసుకునే బాధ్యత యువతరంపై ఉందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాల్లో విద్యావంతులు, వివేకం కలిగిన యువతరం భాగం పంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హిందూ హైస్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, డాక్టర్ కె.రామకష్ణ, పి.ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం వావిలాల రైతు సేవా కేంద్రాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మాధురి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. వావిలాల, రాజుగూడెం గ్రామాల్లో ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యం అమ్మిన మరుసటి రోజే తమ బ్యాంకు ఖాతాల్లోకి ధాన్యం సొమ్ము జమవుతుందని తెలిపారు. అనంతరం తిరువూరు లోని సాయి మణికంఠ హనుమాన్ రైస్ మిల్ ను తనిఖీ చేసి ఇప్పటి వరకూ ఆ రైస్ మిల్‌లో ఎంత ధాన్యం కొనుగోళ్లు జరిగిందో తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగమణి, మండల వ్యవసాయ అధి కారిణి పద్మ, సొసైటీ కార్యదర్శి సూర్యారావు, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు నిరంతరం అధ్యయనం చేయాలి

ప్రజాశక్తి - తిరువూరు : మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయ సిబ్బంది నిరంతరం అధ్యయనం చేస్తూ విద్యార్థులకు వినూత్నంగా బోధించాలని ఏ.కొండూరు మండల విద్యాశాఖాధికారి ఈలప్రోలు కేశవరావు అన్నారు. కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఏంఈవో మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ సబ్జెక్టులలో ప్రాథమిక అంశాలపై పట్టు వచ్చేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.అదిశేషు, రిసోర్స్ పర్సన్స్ ఏం.రాం ప్రదీప్, వి.తేజ స్విని తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసమే విజయానికి మూలం

• ప్రొఫెసర్ టిడి.విమల

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పరీక్షల సమయంలో కలిగే ఆందోళన, అనిశ్చితి మొదలైన భయాలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని ప్రముఖ మనో విజ్ఞాన శాస్త్రవేత్త ప్రొఫెసర్ టి.డి.విమల అన్నారు. చిట్టూరి హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు 'ఎగ్జామినేషన్ యాంగ్జైటీ అండ్ టైం మేనేజ్మెంట్' అనే అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు. ప్రధానవక్తగా పాల్గొన్న విమల మాట్లాడుతూ విద్యార్థులు 'నేను చేయగలను' అనే నమ్మకంతో విద్యార్థులు ప్రయత్నం చేయాలన్నారు. పరీక్షల సమయంలో కలిగే ఆందోళన సహజమే అని, అనవసరమైన భయం వల్ల అపజయం కలుగుతుందన్నారు. సమయ నిర్వహణ కూడా పరీక్షల్లో విజయం సాధించడానికి కీలకమని, టైమ్‌టేబుల్ తయారుచేసుకుని ప్రతి విషయానికి సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇగ్నో డెప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి.ప్రసాద్ బాబు మాట్లాడుతూ పరీక్షలు అనేవి కేవలం ఘట్టం మాత్రమే అని, జీవితానికి అవి పరమార్థం కావన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎల్లప్పుడూ విద్యార్థులకు తోడుగా ఉంటారని, ప్రతి సందేహాన్ని, భయాన్ని వారితో పంచుకోవటం ద్వారా తీర్చుకోవచ్చన్నారు. ప్రిన్సిపాల్ పి.హారిక మాట్లాడుతూ ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కె.రామకష్ణ, కెబిఎన్ కమిటీ సభ్యులు బి.వి. బాలకోటీశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ యామిని, నజియా, సీనియర్ ఉపాధ్యాయురాలు సంధ్య పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ పురపాలక సంఘం పరిధిలో డ్వాక్రా మహిళల కోసం మెప్మా ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం శనివారం నిర్వహించారు. "సఖి సురక్ష" కార్యక్రమంలో భాగంగా అర్బన్ ప్రాంతానికి చెందిన 35 ఏళ్ల పైబడిన మహిళా సంఘ సభ్యులందరికీ ఉక్కు కళావేదికలో శుక్రవారం ఉచిత వైద్య పరీక్షలు, కేన్సర్ స్క్రీనింగ్‌తో పాటు మొత్తం 16 రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. మెప్మా, ఈ వైద్య ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అవగాహన ఒప్పందం ద్వారా ఈ సేవలు చేపట్టారు. మొత్తం సుమారు 650 మంది మహిళలు వైద్య పరీక్షలు చేయించుకున్నారని చీఫ్ మెడికల్ ఆఫీసర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. మురళీ కష్ణ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ డి. తులసి వెంకట కష్ణారావు, ఐబికె సుగుణ, పట్టణ మహిళా సమైక్య ప్రెసిడెంట్ షేక్ నజీమున్, మెప్మా సి.ఎం.యం. కవిత, తదితరులు పాల్గొన్నారు.

24న ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-మైలవరం : ఈ నెల 24 నుండి స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి క్రీడా ప్రాంగణంలో ఏపి ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కోటగిరి శ్రీధర్ ఆధ్వర్యంలో లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ఎస్‌వి ఎన్.నివృతరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం వారి సహకారంతో ఆంధ్రప్రదేశ్ సూపర్ కప్ సెకండ్ ఎడిషన్ ఫస్ట్ లెగ్ ఫుట్బాల్ పోటీలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు శేషగిరిరావు, చైర్మన్ బి.చక్రవర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా శాసన సభ్యులు వసంత వెంకట కష్ణప్రసాద్, క్రీడా ప్రాంగణ నిర్మాణ దాతలు డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి, బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల కో ఫౌండర్ లకిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి, చైర్మన్ ప్రసాద్ రెడ్డి, ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి, ఏసిపి ప్రసాదరావు లు హాజరవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

అమరావతి బాలోత్సవం కర పత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: అమరావతి బాలోత్సవం 8వ పిల్లలు పండుగ సందర్భంగా కర పత్రిక ఆవిష్కరణ కొండపల్లిలోని డాక్టర్ మోహన్ రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెట్ల కామేశ్వరరావు (బాలత్సోవ కమిటి సభ్యులు) అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో ఒత్తిడితో కష్టపడి కాక ఇష్టపడి చదివే వాతావరణం కల్పించాలని అన్నారు. డాక్టర్ శీతారామారావు మాట్లాడుతూ పరుగుల జీవితంలో మానవ సంబంధాలు బలహీన పడ్డాయన్నారు. పెద్దవారికి, సాటి వారికి సేవ చేసే భావన కొరవడిందని తెలిపారు. అమరావతి బాలోత్సవం కార్యదర్శి వెనిగళ్ళ మురళీమోహన్ మాట్లాడుతూ బాలోత్సవంలో 43 అకడమిక్, 17 సాంస్కృతిక విభాగాల్లో 60 రకాల పోటీలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాలు డిసెంబరు 9, 10, 11 తేదీలలో జరుగుతాయని తెలిపారు. ఈ బాలోత్సవాల ద్వారా సిద్ధార్థ కళాశాల ఆడిటోరియం, మొగల్‌రాజపురం, విజయవాడ -10లో జరుగుతాయ న్నారు. ధరఖాస్తులు అందజేయటానికి డిసెంబర్ 4న ఆఖరు తేదీ అని తెలిపారు. వివరాలకు ఫోన్ 6305954249 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక కొండపల్లి శాఖ అధ్యక్షులు ఏ ఎలమందయ్య, సభ్యులు ఎస్ కె సర్దార్ సాహేబ్ పాల్గొన్నారు.

ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : విజయవాడ వన్‌టౌన్లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో కాలేజ్ ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి దినోత్సవం సందర్భంగా, వీరనారి రాణి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐసీసీ కన్వీనర్ డాక్టర్ ఎ.రామాదేవి స్వాగతోపన్యాసంతో ప్రారంభించారు. భారతీయ నారి శక్తి అనే అంశంపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సోషియాలజీ, సోషల్ వర్క్ విభాగం ఆచార్యురాలు సరస్వతి రాజు అయ్యర్ ప్రసంగించారు. ముఖ్యంగా రాణి లక్ష్మీబాయి ప్రేరణతో విద్యార్థినులు తమ సామర్థ్యాన్ని గుర్తించి, ఆత్మవిశ్వాసంతో దేశ అభివద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ సి.ఎ. చిట్టా అమర్ సుధీర్, ట్రెజరర్ కాజా రాఘవయ్య , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శరవణ కుమార్ పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బాదంలో ప్రోటీన్, పీచు పదార్థం ఉంటుందని మ్యాక్స్ హెల్త్‌కేర్‌లో రీజినల్ హెడ్ ఆఫ్ డైటెటిక్స్ రితికా సమద్దార్ అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ప్లేట్‌లో పండ్లు, విభిన్న రకాల కూరగాయలతోపాటు పావు వంతు పప్పుధాన్యాలు వంటి ఆరోగ్యకరమైన ప్రోటీన్లతో నింపాలని తెలిపారు. మిగిలిన పావు వంతు బ్రౌన్ రైస్, గోధుమలు, చిరుధాన్యాలు వంటి ముడి ధాన్యాలతో నిపాలన్నారు. వీటికి తోడు గింజలు, ముఖ్యంగా కాలిఫోర్నియా బాదం వంటి ఆరోగ్యకరమైన కొవ్వులను జోడించుకుంటే మీ డైట్ సమతుల్యంగా, ఆరోగ్యకరంగా మారుతుందని తెలిపారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదాన పథకానికి పలువురు యాత్రికులు విరాళాలు అందజేశారు. శనివారం విజయవాడ ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన ఏ రవీంద్రనాథ్ ఠాగూర్ కుటుంబ సభ్యులు దుర్గగుడి అధికారులను కలిసి వి.తేజ పేరిట లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. హైదరాబాద్ లలితా నగర్‌కు చెందిన కోట రమణ, రంగవల్లి దంపతులు రూ.లక్ష, హైదరాబాద్ తిరుమలగిరికి చెందిన డి విశాలాక్షి రూ.లక్ష నగదును విరాళంగా అందజేశారు. దేవస్థాన అధికారులు దాతలను అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి అమ్మవారి చిత్రపటం ప్రసాదాలను బహుకరించారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : కుటుంబ పెద్దను పోగొట్టుకొని తన ఇద్దరు కుమార్తెలతో జీవనం సాగిస్తున్న గుమ్మా వెంకటలక్ష్మి కుటుంబానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆర్థిక సాయం అందించారు. 40వ డివిజన్ బాలకోటయ్య వీధికి చెందిన గుమ్మా నాగేశ్వరరావు (50) వెల్డింగ్ వర్క్ చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నెల 20న అనారోగ్యంతో బాధపడుతూ మతి చెందారు.. కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారి కుటుంబానికి సాయం అందించాలని మాజీ కార్పొరేటర్ ఆలుగుండ్ల సుబ్బారెడ్డి ఎమ్మెల్యే సుజనా దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాలతో 40వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు పివి చిన సుబ్బయ్య వారి నివాసానికి వెళ్లి రూ.5 వేలను ఆర్థిక సాయం అందించారు. కూటమి నేతలు అడుసుమల్లి వెంకటేశ్వరరావు , మన్నెం నారాయణ రావు, సుజనా మిత్రా కోఆర్డినేటర్ తిరుపతి రెడ్డి, పాల్గొన్నారు.

వృద్ధుల ఒంటరితనం సామాజిక సమస్యే

• రచయిత రవి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రేమ అనేది అవగాహనకు సంబంధించిందని, అసలైన ప్రేమ అందం చూసుకోదని ప్రముఖ రచయిత ఎం.రవి అన్నారు. శనివారం విజయ వాడలోని పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన రచయితతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తన నవలల ఇతివృత్తం ప్రధానంగా ప్రేమ అయినా తన రచనల్లో సామాజిక కోణం కూడా ఉంటుందని, తనమటుకు వృద్ధులు ఒంటరితనంలో ఉండటం కుటుంబ సమస్య కానే కాదని, అది ముమ్మాటికీ సామాజిక సమస్యేనని అభిప్రాయపడ్డారు. యువత గతాన్ని వదిలేయాలని, వర్తమానస్పృహ కలిగి ఉండాలని పిలుపు నిచ్చారు. తన మొదటి నవల పేరులో అమ్మ ఉందని, అమ్మ లేని ఇల్లు ఇల్లే కాదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ రాజేశ్ సి. జంపాల, కంప్యూటర్ సైన్స్ సీనియర్ అధ్యాపకులు కావూరి శ్రీధర్, గ్రంథాలయ పాలకురాలు కె.వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రచయిత రవిని కళాశాల కన్వీనర్ నిమ్మగడ్డ లలిత ప్రసాద్ ఘనంగా సత్కరించారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని నిరసన

బందరులో...

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు నిరసనగా శనివారం మచిలీపట్నం రేవతి సెంటర్లో ప్రజాసంఘాల నాయకులు లేబర్ కోడ్ ప్రతులను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా విశ్రాంతి ఎల్ఐసి యూనియన్ నాయకులు, సీనియర్ కామ్రేడ్ ఎస్ ధనుంజయరావు మాట్లాడుతూ కేంద్రం తక్షణమే లేబర్ కోడ్ అమలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని నినాదాలు చేశారు. మహిళలు చేత నైట్ డ్యూటీలు చేయించడం వారి మాన, ప్రాణరక్షణకు భంగం కలిగించడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర మత్స్య కార్మిక సంఘం నాయకులు కొల్లాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్పొరేటర్లకు సంపద పెంచుకునే ఇంధనంగా కొత్త చట్టాల రూపంలో దోచిపెడుతున్నారన్నారు. సిఐటీయు జిల్లా కార్యవర్గ సభ్యులు బూర సుబ్రమణ్యం, మండల కన్వీనర్ చిరువోలు జయరావు, ఎల్ఐసి ఏజెన్సీ అసోసియేషన్ యూనియన్ నాయకులు కే రాజారావు, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకురాలు చుక్కాకుల బుల్లెమ్మ, విజయ,ఎ రమాదేవి, సౌజన్య, కాంట్రాక్టర్స్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎన్ దేవేంద్ర , జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రం కన్వీనర్ పి నాగయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి 4 లేబర్ కోడ్‌ల నోటిఫికేషన్‌పై కార్మిక సంఘాలను వెంటనే రద్దు చేయాలని గుడివాడ పట్టణంలో శ్రీనివాస్ సెంటర్లో శనివారం రాత్రి నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ సి పి రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నీలం మురళీకృష్ణ రెడ్డి, విజయ్ కుమార్, ఎస్ శ్రీనివాస్, వై వి సుబ్బారావు, ఏ వెంకటేశ్వరరావు, ఝాన్సీ, నాని, అజిత్, అజీస్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** కేంద్రంలో నరేంద్ర మోడీ ఎన్డీఏ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను నోటిఫై చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్లో జీవో కాపీలను దహనం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి మరియాపు పోలినాయుడు, సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ నాయకులు లంకదాసుల అజయ్ ఘోస్, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు, నాగరాజు, కస్తూరి, రంగబాబు, సివిల్ సప్లై ముఠా నాయకులు సత్యనారాయణ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-ఉంగుటూరు - (బాపులపాడు) :** నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి బేతా శ్రీనివాసరావు అన్నారు. బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో శనివారం సిఐటియు బాపులుపాడు మండల కమిటీ ఆద్వర్యం లో లేబర్ కోడ్ ల నోటిఫికేషన్ కాపీలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు గన్నవరం మండల కన్వీనర్ బెజవాడ తాతబ్బాయి, సిమెంట్ ముఠా, బజార్ ముఠా, పార్సెల్ ముఠా, బిల్డింగ్ వర్కర్స్, రిక్షా యూనియన్ నాయకులు నాగరాజు, శ్రీనివాసరావు, మణికంఠ, శ్రీనివాసరావు, రాములు పాల్గొన్నారు.

బంటుమిల్లిలో..

బాపులపాడు మండలంలో...

గుడివాడలో...

ఎల్ఎస్‌డి వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : ఆవులకు ముద్ద చర్మవ్యాధి రాకుండా ప్రభుత్వం ఉచితంగా వేసే ఎల్ఎస్‌డి వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, డాక్టర్ ఎన్ . సిహెచ్. నరసింహులు సూచించారు. ఆవులకు ముద్ద చర్మవ్యాధి రాకుండా వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్,పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ ఈ ఉచిత వ్యాక్సిన్ అవకాశాన్ని గోపోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, డాక్టర్ ఎన్. సి హెచ్. నరసింహులు మాట్లాడుతూ ఇళ్ల వద్దకు, గోశాలల వద్ద కూడా ఈ వ్యాక్సిన్ పశుసంవర్ధక శాఖ అధికారులు వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్, పల్లపోతు సుబ్రహ్మణ్యం, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్, ఎస్ నాగభూషణ బాబు, అసిస్టెంట్ డైరెక్టర్, కే రాధాకష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఔషధాల నిర్ధారణలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రోగులకు సురక్షితమైన ఔషధ వినియోగం నిర్ధారించడంలో ఫార్మసిస్ట్ పాత్ర ఎంతో కీలకమని డాక్టర్ సుమలత అన్నారు. స్థానిక వి. వి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటకల్ సైన్సెస్ కళాశా లలో ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ గుడ్లవల్లేరు లోకల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఫార్మసీ వారోత్సవాల్లో భాగంగా శనివారం వాలిడిక్టరీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికాస్ ఇన్స్టిట్యూట్ ప్రొఫెసర్ డాక్టర్ జి సుమలత మాట్లాడుతూ ప్రజారోగ్యం, పేషంట్ కౌన్సిలింగ, కమ్యూనిటీ సేవలలో ఫార్మసిస్ట్ బాధ్యతలు రోజురోజుకు పెరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫార్మసిస్ట్ మాస్ అడ్వకేట్స్ ఆఫ్ వాక్సినేషన్ అనే అంశంపై వచ్చి వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ లక్ష్మణరావు మాట్లాడుతూ నేషనల్ ఫార్మసీ వీక్ ద్వారా విద్యార్థులు అభ్యాసంతో పాటు ఆచరణాత్మక అనుభవం, టీమ్ వర్క్, లీడర్‌షిప్ లక్షణాలు పెంపొందించుకోవచ్చని తెలిపారు. అనంతరం పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్యఅతిథి చేతుల మీదగా బహుమతులు అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ తోపాటు ఐటిపి గుడ్లవల్లేరు లోకల్ బ్రాంచ్ ప్రెసిడెంట్ డాక్టర్ పి రవీష, వైస్ ప్రెసిడెంట్ కె. పరిమళ, కౌన్సిల్ మెంబర్ ఎస్.కె నాగుల్ మీరావలి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎంసి చైర్మన్‌కు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వర రావును అవనిగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తమకు సంబంధించిన పలు సమస్యలను, విజ్ఞప్తులను చైర్మన్ దృష్టికి తీసుకు వచ్చారు. వారి సమస్యలను తెలుసు కున్న కొల్లూరి వెంకటేశ్వరరావు వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో అవనిగడ్డ నియోజకవర్గం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసరావు, సభ్యులు అన్నం కిషోర్, శంకర్, శ్రీధర్, సాయి సందీప్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహనా ర్యాలీ

ఉయ్యూరు శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థలో...

గుడ్లవల్లేరు మండలంలో...

ప్రజాశక్తి-ఉయ్యూరు : సమాజంలో మహమ్మారిగా మారిన మాదక ద్రవ్యాలకు దూరంగా అందరూ ఉండాలని శ్రీ విశ్వశాంతి విద్యాసంస్థల చైర్మన్ మాదల సుబ్రహ్మణ్యేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎన్‌సిసిడేని పురస్కరించుకుని 16వ ఆంధ్రా బెటాలియన్ (మచిలీపట్నం) ఆధ్వర్యంలో ఎంపిఆర్ఎం శ్రీ విశ్వశాంతి జూనియర్ కళాశాల ఎన్‌సిసి కేడెట్లు మాదక ద్రవ్యాలను వ్యతిరేకిస్తూ ఉయ్యూరు పట్టణంలోశనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. విశ్వశాంతి స్కూలు నుంచి ఉయ్యూరు ప్రధాన సెంటరు వరకు తిరిగి కళాశాల వరకు జరిగిన ఈ ర్యాలీలో కేడెట్లు ఉత్సాహంగా పాల్గొని,'మాదక ద్రవ్యా లు వద్దేవద్దు.. యువతా..మేలుకో..మత్తుకు దూరంగా ఉండు.. ఆరోగ్యాన్ని హరించే మాదక ద్రవ్యాలు వద్దే వద్దు' అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. మాదల సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు యువత అలవాటు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శ్రీ విశ్వశాంతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.పద్మజావాణి, ఎన్ సి సి 16 ఆంధ్రా బెటాలియన్ మచిలీపట్నం విభాగం ఎఎన్ఓ కెప్టెన్ వేమూరి ఎలిజిబెత్ రాణి, శ్రీనివాస అక్షరాలయం స్కూలు కేర్ టేకర్ ఎ.సుశాంత్, ఎంపిఆర్ఎం శ్రీ విశ్వశాంతి జూనియర్ కళాశాల ఎస్‌డి, ఎస్‌డబ్ల్యు, జెడబ్ల్యు విభాగాలకు చెందిన ఎన్‌సిసి కేడెట్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగా హన ర్యాలీ నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ ఈ ర్యాలీని ప్రారంభించారు. కళా శాల ముఖ ద్వారం వద్ద ప్రారంభ మైన ఈ ర్యాలీ గుడ్ల వల్లేరు సెంటర్ వరకు ఉత్సాహంగా సాగింది. కళాశాల ఎన్‌సిసి కేర్‌టేకర్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎమ్ కరమ్‌చంద్, అసిస్టెంట్ డైరెక్టర్స్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎమ్ శివ శంకర్ పి పూజిత పర్యవేక్షణలో, స్థానిక పోలీసుల సహకారంతో ర్యాలీ చేస్తూ విద్యార్థులు గుడ్లవల్లేరు సెంటర్‌లో మానవ హారం నిర్వహించారు. డైరెక్టర్ డాక్టర్ పి.సిద్ధయ్య, యాజ మాన్య సలహాదారు డాక్టర్ పి.రవీంద్ర బాబు, వైస్ ప్రిన్సి పాల్స్ డాక్టర్ పి.కోదండరామారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో మంత్రి కొల్లు రవీంద్ర

క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట : మంత్రి కొల్లు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని నోబుల్ కళాశాల క్రీడా మైదానంలో ఈ నెల 22 నుంచి 24 వరకు జరిగే అండర్-14 బాల బాలికల 69వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అంతర జిల్లా కబడ్డీ ఛాంపియన్‌షిప్ 2025-26 ఏపీ జట్టు ఎంపిక కార్యక్రమాన్ని శనివారం రాత్రి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలలో స్పోర్ట్స్ కోటా వల్ల ఎంతో మంది క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఇటీవల జరిగిన డీఎస్సీ లో 450 మంది క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటాలో టీచర్లు గా అవకాశాలు లభించాయన్నారు .ఏపీని ఫిట్నెస్ చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. అందుకోసం విద్యార్థులు తమ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి ఇలాంటి పోటీలు దోహదపడతాయన్నారు అలాగే వచ్చే మూడు నాలుగు నెలల్లో ఇంటర్నేషనల్ ఈవెంట్స్ మచిలీపట్నంలో నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్తానిక వార్డు కార్పొరేటర్ దేవర పల్లి అనిత, జిల్లా విద్యాశాఖాధికారి పి వి జె.రామారావు, జిల్లా క్రీడాభివద్ధి అధికారి.జాన్సీ లక్ష్మీ, ఏఎస్పీ సత్యనారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షులు లోగిశెట్టి వెంకటస్వామి పాల్గొన్నారు.

విజేతలను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

'త్రివేణి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా త్రివేణి ఇంగ్లీషు మీడియం విద్యార్థులు 20 మందికి వివిధ కేటగిరీల్లో 10 బహుమతులు సాధించారు. శనివారం స్థానిక పాటిమిద గల త్రివేణి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో విజేతలకు అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టరు నిమ్మగడ్డ శివశంకర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది తమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్న ప్రతి పోటిలల్లో విజయం సాధించండం జరుగుతుందన్నారు. ఈ ఏడాది చిన్నారులు సైతం బహుమతులు సాధించడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మండల సమైఖ్యలకు శిక్షణ పూర్తి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలోని తొలి విడతగా ఎంపికైన ఎనిమిది మోడల్ మండల సమైఖ్యలకు గుడ్లవల్లేరు స్త్రీ శక్తి భవనంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ శనివారం పూర్తయ్యింది. ఎన్ఆర్ఎల్ఎమ్ వారి మోడల్ మండల సమాఖ్యల వ్యూహంలో భాగముగా ఎస్ఈఆర్పీ ఆదేశాల మేరకు సమైఖ్యల కార్యనిర్వాహక సభ్యులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. మండల సమాఖ్యలో వార్షిక కార్యాచరణ ప్రణాళిక మోడ్యూల్ -2 మీద శిక్షణ జరిగింది. ఈ శిక్షణలో భాగంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి మం డల సమా ఖ్యల కార్యాచరణ ప్రణాళిక తయారు చేసినట్లు గుడ్లవల్లేరు ఏపీఎం పాండురంగ ప్రసాద్ తెలిపారు. ఈ శిక్షణకు రిసోర్స్ పర్సన్ నర్రా సత్యభామ, డీపీఎం ఐబీ, ఏపీఎంలు మహంకాళరావు, శ్రీదేవి హాజరయ్యారు.

లేబర్ కోడ్లు రద్దు చేయాలి : సిఐటియు

ఇబ్రహీంపట్నంలో నిరసన

ఇబ్రహీంపట్నం: లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం కొండపల్లి హెచ్‌పి గ్యాస్ కంపెనీ వద్ద శనివారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్లకు ఊడిగం చేసేందుకే 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని ఆరోపించారు. కొండపల్లి ఐడీఎలో కట్టుబడిపాలెం హెచ్‌పిసిఎల్ ఆయిల్ టెర్మినల్‌లో నలుగురు కార్మికులను సమ్మె చేశారని నిర్ధాక్షిణ్యంగా, కక్ష్య పూరితంగా యాజమాన్యం తొలగించడం లాంటి అనుకూల చట్టాల్ని లేబర్ కోడ్‌లలో పొందుపరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు నష్ట దాయకమైన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హెచ్‌పి గ్యాస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ జె హారిష్, సెక్రటరీ ఎస్‌కె ఫరీద్, ముఠా వర్కర్స్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ టి గోపికృష్ణ, మేస్త్రి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు : లేబర్ కోడ్స్ అమలు ఉత్తర్వులను కేంద్ర ప్రభు త్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు తిరువూరులో ఆందోళన చేశారు. మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లో తెస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని, దీనివల్ల కార్మికల కు తీవ్ర నష్టం జరుగుతుందని సీఐటీయూ మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరావు అన్నారు. అనంతరం లేబర్ కోడ్స్ నోటిఫికేషన్ కాపీలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు ఎస్వీ భద్రం, బిల్డింగ్ వర్క ర్స్ యూనియన్ నాయకులు పింగళి శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

తిరువూరులో నిరసన తెలుపుతున్న కార్మికులు

నందిగామలో లేబర్ కోడ్‌లను దగ్ధం చేస్తున్న కార్మికులు

నందిగామ : కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తెస్తూ తెచ్చిన జిఒ కాపీల ఉత్తర్వులను శనివారం నందిగామ మున్సిపల్ కార్మికులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కె. గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల సార్వత్రిక సమ్మెలను నిరసన ఆందోళనలను ఖాతరు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ యూనియన్ అధ్యక్షుడు దాసవరపు సైదా, సలికేటి నరేష్,నాగరాజు,సతీష్, భూషి, రాజరత్నం, మమత, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారులను ఉపేక్షించం
మున్సిపల్ చైర్మన్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: మున్సిపల్ రెవెన్యూ స్థలాల్లో కబ్జాదారులను ఉపేక్షించేది లేదని కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు హెచ్చరించారు. 28వ డివిజన్‌లోని బొమ్మల కాలనీ, వినాయక నగర్ ప్రజలు డ్రైనేజీ, మంచినీటి సమస్యలతో ఇబ్బందులు పడుతుండడంతో కొండపల్లి జనసేన పార్టీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్.. మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో చెన్నుబోయిన చిట్టిబాబు, శ్రీనివాసరావు 28వ డివిజన్‌లో పర్యటించారు. సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ రెవిన్యూ స్థలాల్లో కబ్జాలు జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, కబ్జాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని, త్వరలోనే వారి మీద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బంగారం వ్యాపారి సుబ్బారావుకు సత్కారం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ప్రముఖ బంగారు వ్యాపారి శ్రీరాం సుబ్బారావును శుక్రవారం విజయవాడలో నోవాటెల్ హోటల్లో శుక్రవారం ఘనంగా సత్కరించారు. 75 సంవత్సరాలుపైబడి బంగారపు ఆభరణాల వ్యాపారంలో కొనసాగుతున్నందుకు ఎపి జెన్ అండ్ జ్యువెలరీ ఫెయిర్, ఎపి బులియన్ మర్చంట్ అసోసియేషన్ సంయుక్తంగా స్టార్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అవార్డుతో శ్రీరాం సుబ్బారావు దంపతులను సత్కరించారు. రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కపిలవాయి విజయకుమార్, చీఫ్ ఆర్గనైజర్ శాంతి లాల్ జైన్, యునైటెడ్ ఎగ్జిబిషన్ ఆర్గనైజర్ సాయి చైతన్య, జిల్లా బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, జగ్గయ్యపేట బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొంకిమళ్ళ మల్లికార్జునరావు తదితరులు సత్కరించిన వారిలో ఉన్నారు. స్టార్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అవార్డు అందుకున్న శ్రీరాం సుబ్బారావును శనివారం రాత్రి చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కలిసి అభినందించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తాడేపల్లి సోమేశ్వరరావు, ముఖ్య ప్రతినిధులు తుమ్మేపల్లి నరేంద్రరావు, అత్తులూరి వెంకటేశ్వర్లు చల్లా సత్యనారాయణ, తిరుపతిరావు, బోజినేపల్లి కామేశ్వరరావు, వీరవల్లి శ్రీనివాసరావు, మురారి శెట్టి మస్తాన్ రావు, కొప్పు సుధాకర్ తదితరులు ప్రత్యేకంగా అభనందనలు తెలిపారు.

జాబ్ మేళాలో 250 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో మొత్తం 250 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరిలో 155 మంది అభ్యర్థులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదుగా శనివారం ఆఫర్ లేటర్లు అందజేశారు. మిగిలిన సాఫ్ట్వేర్ విభాగ అభ్యర్థులకు ఈమెయిల్, ఇతర విభాగాలకు చెందిన ఉద్యోగులకు వారి నివాస చిరునామాలకు పోస్టల్ ద్వారా ఆఫర్ లెటర్లు పంపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం వల్ల జగ్గయ్యపేట నియోజకవర్గంలో వందలాది మంది యువతకు ఉద్యోగాలు లభించడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు.

టిడిపి నాయకులు కన్నయ్య మృతి



ప్రజాశక్తి-మైలవరం : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి యర్రంశెట్టి కన్నారావు (కన్నయ్య 55) శనివారం మృతి చెందారు. ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కన్నారావు టీడీపీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా, ఎంపిటిసిగా పార్టీకి, ప్రజలకు సేవలందించారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మతి పట్ల తెలుగుదేశం పార్టీ ప్రముఖులు, నాయకులు తమ సంతాపన్ని వ్యక్తం చేశారు.

కృష్ణా వర్సిటీ విసిని
కలిసిన నారాయణ మూర్తి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కృష్ణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కూన రాంజీని శనివారం నిమ్రా విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ తమ్మినైనా నారాయణమూర్తి మర్యాద పూర్వకంగా కలిశారు. మచిలీపట్నం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కార్యాలయంలో ఆయనను కలిసి సాంకేతిక విద్యారంగంపై చర్చించారు. ఈ సందర్భంగా నిమ్రా విద్యా సంస్థలలోని విద్యార్థులకు సాంకేతిక విద్యా అభ్యసించడంలో సరళమైన మెళకువలు అందించాలని రాంజీని కోరారు. విద్యార్థులకు భవిష్యత్తు మార్గదర్శకతపై అవగాహన ఉపన్యాసం అందిస్తానని విసీ రాంజీ తెలిపారు. అనంతరం నారాయణమూర్తి మచిలీపట్నంలో గల అంజిని జూట్ సంచుల తయారీ పరిశ్రమను, గుంటుపల్లిలో ఉప్పాడ సుదర్శన్ రావు ఆధ్వర్యంలో నడుస్తున్న అరిణీ ఎలక్ట్రికల్ యూనిట్ సందర్శించారు. ఆయా సంస్థల ద్వారా నిమ్రా విద్యా సంస్థలలో చదువుతున్న ఇంజనీరింగ్, ఎంబీఏ, ఫార్మసీ విద్యార్థులకు తగిన శిక్షణ ఇస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఎపి ఐటి అకాడమీ మేనేజర్ డాక్టర్ సత్తారు జనార్ధన రావు మాట్లాడుతూ నిమ్రా విద్యా సంస్థల్లో వివిధ పారిశ్రామిక ప్రతినిధుల ద్వారా విద్యార్థులకు ప్లేస్మెంట్ సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

వ్యాస రచనలో పావని ప్రతిభ

ప్రజాశక్తి-వత్సవాయి : పెనుగంచిప్రోలులోని కెవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని రేగండ్ల పావని నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో ఉత్తమ ప్రథమ కనపరిచి ప్రథమ స్థానంలో నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన పావనిని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కే శైలజ టిడిపి మండల అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య పాల్గొన్నారు.

కోతులు పట్టివేత

ప్రజాశక్తి-వత్సవాయి : మండలంలోని భీమవరం గ్రామంలో రెండు రోజులుగా కోతులు పట్టివేత కార్యక్రమాన్ని చేపట్టారు. కోతులు పంటలను నాశనం చేస్తుండటంతో ప్రజలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 250 కోతులను పట్టి అడవి ప్రాంతంలో వదిలిపెట్టినట్లు గ్రామ కార్యదర్శి సాంధు సాహెబ్ తెలిపారు, కోతులు పట్టివేత కార్యక్రమాన్ని మరో రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు

బూటకపు ఎన్‌కౌంటర్‌పై
న్యాయ విచారణ చేయాలి

ప్రజాశక్తి - తిరువూరు : పోలీసులు చేసే బూటకపు ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి దోనే పూడి శంకర్ డిమాండ్ చేశారు. తిరువూరు ఆర్టీసీ డిపో ఎదుట బూటకపు ఎన్ కౌంటర్లను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ధోనేపూడి శంకర్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో మోడీ ప్రభుత్వం యదేచ్ఛగా మానవ హక్కులను కాలరాస్తూ ఎన్ కౌంటర్ పేరిట మారణకాండ సాగిస్తోందని, హెడ్మా, రాజె హేద్మా టెక్ శంకర్ లాంటి పలువురు నేతలను అక్రమంగా ఎన్ కౌంటర్ చేశారని విమర్శించారు. మోడీ, అమిషాలు.. వ్యక్తులను చంపగలరని, విప్లవాన్ని అణచలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, తదితరులు పాల్గొన్నారు

ఇద్దరు దొంగలకు రిమాండ్

ప్రజాశక్తి-వత్సవాయి : పెనుగంచిప్రోలు మండలంలో ఆంజనేయస్వామి, ముండ్లపాడు క్రాస్ రోడ్డులోని కాలభైరవ స్వామి ఆలయాల్లో చోరీ చేసిన ఇద్దరు దొంగలు పట్టుకున్నట్లు ఎస్సై అర్జున్ తెలిపారు. ఈ నెల 13 అర్ధరాత్రి అగంతకులు ఆలయాల తాళాలు పగలగొట్టి హుండీలో నగదును దొంగలించారు. పోలీసులు కెమెరాలు పరిశీలించగా అనుమానస్పదంగా సంచరిస్తున్న వెంకటగిరి క్రాస్ రోడ్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన గోకర్ల లాలయ్య, షేక్ కాజాలను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించినట్లు తెలిపారు. కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి వారికి రిమాండ్ విధించినట్లు ఎస్సై కే అర్జున్ తెలిపారు.

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే

ప్రజాశక్తి - తిరువూరు : వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే నిర్వహి స్తున్నట్లు వైద్యాధి కారిణి రేష్మా బేగం తెలిపారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా తిరువూరు పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వే చేస్తున్నారని చెప్పారు. చర్మంపై స్పర్శలేని మచ్చలున్నా, చెవులు, వీపు, ఎదపై నొప్పి లేని బొడిపెలున్నా, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోతున్నా, ముక్కు దిబ్బడ, ముక్కు నుంచి రక్తం కారడం, కాళ్ళు చేతులు తిమ్మిర్లు రావడం, అరచేతులు, అరికాళ్ళలో స్పర్శ కోల్పోవడం కుష్టువ్యాధి లక్షణాలుగా గుర్తించి సిబ్బందికి సమాచారం తెలియజేయాలని సూచించారు. ఎండీటీ మందులు యూపీహెచ్‌సీలో ఉచితంగా లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కె.రవి, హెల్త్ విజిటర్ శ్యామల, ఆరోగ్య, ఆశా కార్యకర్త లు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట అభివృద్ధికి కృషి
● మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం మున్సిపాల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశంలో 14 అజెండా అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్‌లు తుమ్మల ప్రభాకర్, షేక్ హాఫీ ఉన్నిషాబేగం, కౌన్సిలర్లు కన్నబోయిన రామలక్ష్మి, మనోహర్, రోశయ్య, వెంకట్రావు, గొట్టే నాగరాజు, గీతారాణి, రాము, వెంకట్ తదితర కౌన్సిలర్లు మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలో ఇంకా పారిశుద్ధ్యం గాడిన పడలేదని, పట్టణ సమీపంలోని హైవే బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా జగ్గయ్యపేట పట్టణానికి రూ.140 కోట్ల నిధులతో అభివద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కష్ణారావు డి ఈ శివ కోటేశ్వరరావు, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల్లో బోధన : ఎంఇఒ

ప్రజాశక్తి-వీరులపాడు

ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన ఉండాలని ఎంఇఒ పాల్ కెనడీ ఉపాధ్యాయులకు సూచించారు. వీరులపాడు మండలం జుజ్జూరు జిల్లా పరిషత్ పాఠశాలలో మండలస్థాయి స్కూల్ అసిస్టెంట్ల క్లస్టర్ సమావేశం జుజ్జూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగింది. సమావేశంలో ఎంఇఒ పాల్ కెనడీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు. ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో పాటు సామాజిక స్పృహ, పరిస్థితులపై అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్కూల్ అసిస్టెంట్‌లకు విద్యా బోధనతో పాటు శిక్షణ, మార్గదర్శకత్వపై పలు సూచనలు చేశారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువులను వాడటం మానేయాలని, స్టీలు గ్లాసులు,,ప్లేట్లు వినియోగంపై దృష్టి సాధించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా ఛైర్మన్ డాక్టర్ డిఆర్ కె ప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. డాక్టర్. పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్, ఐఆర్‌సియస్ జిల్లా కార్యాలయంలో వినియోగించేందుకు స్టీలు భోజనం పళ్ళాలు టిఫిన్ ప్లేట్లు,మంచినీళ్ళ తాగేందుకు స్టీల్ గ్లాసులు,టీ గ్లాసులు కొనుగోలుకు స్వచ్ఛ కార్యకర్త వేముల అర్జున్ రావు మాస్టారు జ్ఞాపకార్థం కుమారుడు మురళి విరాళం అందజేశారు. ఈ మేరకు చల్లపల్లిలో డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్‌ను కలిసి స్టీలు సామాన్లు కొనుగోలుకు రూ. 8125 మొత్తాన్ని అందించగా డిఆర్ ర్ కె ప్రసాద్ కతజ్ఞతలు తెలిపారు. దాత అందించిన విరాళంతో స్టీల్ వస్తువులు కొనుగోలు చేసి మచిలీపట్నం ఐఆర్ సి ఎస్ కార్యాలయంలో అందుబాటులో ఉంచారు.

దోకిపర్రులో యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని దోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని శనివారం అధికసంఖ్యలో యాత్రికులు దర్శించుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో ఈ అన్న సమారాధన జరిగిందని నిర్వహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

మాట్లాడుతున్న ఎంపిపి వేదసుప్రజ

జెడ్‌పి నిధులతో పంచాయతీల్లో అభివృద్ధి పనులు : ఎంపిపి

ప్రజాశక్తి-పమిడిముక్కల : జిల్లా పరిషత్ నిధులతో పంచాయతీలలో అభివృద్ధి పనులు చేస్తున్నామని మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజ అన్నారు. శనివారం పమిడిముక్కల మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రైతులకు వరి ధాన్యం గిట్టుబాటు ధరపై చర్చించారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్య పనులు వేగవంతం చేస్తున్నామని ఎంపిపి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎలమంచిలి మహేష్, చోరగుడి గ్రామ సర్పంచ్ కందిమల్ల పూర్ణకుమారి, హనుమంత పురం గ్రామ సర్పంచ్ రాంబాబు, కార్యదర్శి స్వామి, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-నాగాయలంక : మండల పరిధిలో గల భావదేవరపల్లి గ్రామంలో శనివారం వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్ర మంలో అవనిగడ్డ మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వైద్య విద్య అందాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి జగన్ 17 మెడికల్ కాలేజీలను తీసుకొచ్చి త్వరితగతిన కొన్ని కాలేజీలను పూర్తిచేసి ప్రారంభం చారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పీపీపీ విధానాన్ని అమలు చేస్తుందని, ఈ విధానం అమలు ద్వారా వైద్యవిద్య పేదలకు దూరం అవుతుందని అన్నారు. దీనిని వెంటనే విరమిం చుకోవాలన్నారు. వైఎస్ఆర్సీపీ కృష్ణాజిల్లా బూత్ కమిటీల అధ్యక్షులు మద్ది చిన్న, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి చెన్ను రంగారావు, వైఎస్ఆర్సీపీ జిల్లా కమిటీ సభ్యులు తోట సాయిబాబు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ముమ్మారెడ్డి వెంకటసాంబ శివరావు, వైఎస్ఆర్సీపీ మండల యువజన విభాగం అధ్యక్షులు రేమాల నాగరాజు పాల్గొన్నారు.

రైతు, కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన

ప్రజాశక్తి-చల్లపల్లి : రైతు, కౌలు రైతు సమస్యలు పరిష్కరించాలని రైతు, కౌలు రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చల్లపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతులకు, కౌలు రైతులకు రక్షణ కల్పిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. భూయజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తామని ఇచ్చిన హామీ నెరవేరలేదని ఆరోపించారు. కొంతమందికి మాత్రమే కౌలు గుర్తింపు కార్డులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకంలో 20వేల రూపాయలు జమ చేయాలని డిమాండ్ చేశారు. మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. తేమశాతంతో సంబంధం లేకుండా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ శ్రీలత, ఎంఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్ లకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు, ఆయా సంఘాల నాయకులు మండపాకల గోవిందరాజులు, గోళ్ళ సాంబశివరావు, వెనిగళ్ళ వసంతరావు, బండారు కోటేశ్వరరావు, గొరిపర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మొవ్వ: నాట్య క్షేత్రమైన కూచిపూడిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్యకళాపీఠంలో సర్టిఫికేట్ కోర్స్ నేర్చుకునేందుకు కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ప్రాథోన్నతపాఠశాల విద్యార్థులకు సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవి ప్రకాష్, కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్షులైన జొన్నలగడ్డ హనుమ కుమార్ ఆర్థిక సహాయం అందజేశారు. కూచిపూడి నాట్యాన్ని ప్రోత్సహించాలనే సంకల్పంతో తొలి విడతగా దరఖాస్తు రుసుము కింద 5,500 రూపా యలను పదిమంది విద్యార్థులకు నాలుగు సంవత్సరాల సర్టిఫికేట్ కోర్సు అభ్యసించే నిమిత్తం పాఠశాల ప్రధానోపా ధ్యాయులకు అందజేశారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు అమిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యా కుటుంబం కతజ్ఞతలు తెలియజేశారు.

బుద్ధ ప్రసాద్‌కు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : బుక్ కీపర్‌లకు ప్రభుత్వం ఉద్యోగ భరోసా కల్పించడంతో వారు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌ను కలిసి సత్కరించారు. తమ చిరకాల వాంఛ నెరవేర్చి తమకు ప్రభుత్వం ఉద్యోగ భరోసా కల్పించినట్లు వివో ఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరు నాని అన్నారు. శనివారం సాయంత్రం అవనిగడ్డ ఎమ్మెల్యే కార్యాలయంలో నాని ఆధ్వర్యంలో వివోఏలు (బుక్ కీపర్లు) ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రభుత్వం చేసిన మేలు పట్ల ధన్యవాదాలు తెలిపారు. సంఘ ప్రతినిధులు వివోఏలు తుంగల లక్ష్మి, రేపల్లె రజిని, తోట రాజేశ్వరి, గాజుల వాణి, అనిత పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలూ ముఖ్యం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : విద్యార్థులకు చదువు తో పాటు క్రీడలు కూడా ముఖ్యం అని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మరియు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గోపు సత్యనారాయణ పేర్కొన్నారు. మచిలీపట్నం మండలంలోని కానూరు హైస్కూల్ లో చిల్డ్రన్స్ డే సందర్భంగా క్రై సంస్థ ఆధ్వర్యంలో బాల బాలికలకు డ్రాయింగ్, ఎస్సే రైటింగ్, కబడ్డీ పోటీలు శనివారం నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి గోపు సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పోటీతత్వం అలవాటు చేసుకోవాలని అలాగే క్రీడల ద్వారా కూడా చురుగ్గా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి నాని ,స్కూల్ ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కెయులోఎన్‌సిసి డే వేడుకలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యా లయంలో ఎన్‌సిసి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఎన్ సి సి దినోత్సవ వేడుకలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృష్ణా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె. రాంజీ హాజరై ఎన్ సి సి సేవా విలువలను కొనియాడారు. అలాగే మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక అవగాహన కార్యక్రమంలో క్యాడెట్లు పోస్టర్ ప్రదర్శనలు,చర్చా వేదికలు, అవగాహన సందేశాలు అందిస్తూ విద్యార్థుల్లో చైతన్యం నింపారు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డా. ఆర్. విజయకుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు. కృష్ణకుమారి, ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, సొసైటీ ఛైర్మన్ బొందలపాటి వీరబాబు, ప్రముఖులు డాక్టర్ శివప్రసాద్, అడ్డాడ ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

'కృష్ణలీల' నటుడు దేవన్ సందడి

ప్రజాశక్తి-చల్లపల్లి : ఇటీవలే విడుదలైన 'కృష్ణలీల' సినిమా హీరో, దర్శకుడు యర్రంశెట్టి దేవన్ శనివారం చల్లపల్లిలో సందడి చేశారు. చల్లపల్లికి చెందిన బ్యాంకు భాస్కరరావు కుమారుడు దేవన్. స్వగ్రామంలో బంధు వుల పెళ్లికి హాజరయ్యేందుకు రాగా గ్రామ పురప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ప్రముఖ న్యాయవాది తుటారం ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానికంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో దేవన్‌ను, తండ్రి బ్యాంకు భాస్కరరావును దుశ్శాలువా, పూలమాలలతో సత్కరిం చారు. విశ్రాంత హెచ్ఎం జి.వి.తాతారావు అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో సర్పంచ్ పైడిపాముల

గ్రీన్ అంబాసిడర్లు డ్వాక్రా మహిళల సహకారం తీసుకోవాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : స్వచ్ఛ గ్రామాల స్థాపనలో గ్రామాల్లో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు గ్రామంలోని డ్వాక్రా మహిళల సహకారం తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.ఎస్.వి శేషగిరిరావు తెలిపారు. స్వచ్ఛ గ్రామాల స్థాపన పై శనివారం మండల పరిషత్ కార్యాలయంలో డ్వాక్రా మహిళలు గ్రీన్ అంబాసిడర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబాసిడర్లు తమ పరిధిలోని డ్వాక్రా సంఘాల నుంచి ఇద్దరు మహిళలను తీసుకొని ప్రజలకు తడి చెత్త పొడి చెత్త విభజనపై అవగా హన కల్పించాలని సూచించారు ఈ విషయమై ఈ నెల 25 వరకు ఒక్కొక్క డ్వాక్రా సంఘం నుంచి నలుగురు సభ్యులను తీసుకుని ప్రత్యేక శిక్షణను ఇస్తున్నామని చెప్పారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ శేషగిరిరావు

కలెక్టరేట్ సుందరీకరణలో భాగస్వామ్యం కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వ కార్యాలయాల పరిసరా లను శుభ్రం చేసి కలెక్టరేట్ సుందరీకరణలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉద్యోగులకు పిలుపు నిచ్చారు. శనివారం ఉదయం ఆయన కలెక్టరేట్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని ఎంపిక చేసిన పలు ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలోని పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని ఎంపిక చేసుకుని మిగతా శాఖల ఉద్యోగులు సమిష్టిగా ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసే విధంగా జిల్లా కలెక్టర్ రూపకల్పన చేసిన నేపథ్యంలో, పలు శాఖల ఉద్యోగులను బ్లాక్ లుగా విభజించి తపాలా, జిల్లా పంచాయతీ, ఆర్‌డీవో, సీపీఓ, ఆర్టీజీఎస్, ఖజానా శాఖల పరిసరాలను శుభ్రం చేశా రు. డిఆర్‌ఓ కె చంద్రశేఖరరావు, జిల్లా పంచాయతీ అధికారిణి డాక్టర్ జే అరుణ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల అధికా రులు జీ రమేష్, విద్య శాఖ అధికారులు పివిజే రామారావు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం : వెనిగండ్ల

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ నియోజకవ ర్గంలోని ప్రజలందరికీ నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా రూ.12 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. శనివారం స్థానిక ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక కార్యాలయంలో విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. గుడివాడ పట్టణంతో పాటుగా నియోజక వర్గంలోని అనేక ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరి ప్రమాద భరితంగా ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి ఇప్పటివరకు నియోజకవర్గంలో రూ. 12 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. 6 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ఇప్పటికే పూర్తయినట్లు, ఇతర అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఈఈ శ్రీనివాసరావు, ఎడిలు బాబీరాజు, కిరణ్‌బాబు, పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : జాతీయ దత్తత బాలల హక్కుల కార్యక్రమంలో భాగంగా శనివారం కేర్ అండ్ షేర్ చారిటబుల్ ట్రస్ట్ బుద్ధవరంలో చట్టబద్ధమైన దత్తత, బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ రూత్ హర్పర్, ఇన్ఫాన్ట్ పరిమి స్వర్ణ బాలల హక్కులు, 'గుడ్ టచ్' మరియు 'బ్యాడ్ టచ్' గురించి వివరించారు. ఈ అవగాహన సదస్సులో బుద్ధవరం పంచాయితీ ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, కేర్ అండ్ షేర్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. డాడీ హెూమ్ సీనియర్ డైరెక్టర్ రోసాన్నో, పసల రత్నం, శ్రీకన్యా, సంగీత రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

సంస్థాగత నడవడికపై సదస్సు

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో కెరీర్ గైడెన్స్ & ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో సంస్థాగత నడవడిక మీద అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎ.పి. స్టేట్ జియో టీమ్‌లీడ్ మేనేజర్ ఎస్.సనాతన్ పాల్గొని మాట్లాడుతూ సంస్థాగత ప్రవర్తన అనగా సంస్థలో వ్యక్తుల వ్యవహార శైలిపై క్రమబద్ధ అధ్యయనం చేయటం అన్నారు. ఈ పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని మానవ వ్యవహారానికి, సంస్థకి మధ్య సమన్వయం ఏర్పరచుట, సంస్థాగత నడవడిక సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్.కుమార్, కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రటరీ& కరెస్పాండెంట్ కె.ఎస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్.పద్మజ పాల్గొన్నారు.

రైతు ఆదాయానికి కత్తెర !

రైతుల ఆదాయాన్ని పెంచుతామని చెబుతున్న ప్రభుత్వాలు మాటలకు ఆచరణకు పొంతన ఉండటం లేదు. ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వాల విధానాలు రైతుల ఆదాయాలకు కత్తెర పెడుతున్నాయి. అంతో ఇంతో రైతులకు ఆదాయాన్ని సమకూర్చుతుందని ఆశిస్తున్న దాళ్వా సాగుకు ప్రభుత్వం కుంటిసాకులు చెప్పి మోకాలడ్డింది. ప్రాజెక్టులు నిండుకుండల్లా ఉన్నా దాళ్వా సాగుకు నీరు ఇవ్వకపోవడం దీనికి నిదర్శనంగా నిలుస్తుంది. తుపాను దెబ్బకు ఖరీఫ్‌లో దిగుబడులు తగ్గిపోవడంతో వచ్చిన నష్టాన్ని కనీసం పూడ్చుకునే అవకాశాన్ని ప్రభుత్వం ఇవ్వకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది.

ఖరీఫ్ సీజన్‌లో కృష్ణాజిల్లాలో రాష్ట్రంలో అత్యధికం విస్తీర్ణం 1,56,901 హెక్టార్లలో వరి సాగు చేశారు. ఈ సీజన్‌లో ఎరువులు, పురుగు, తెగుళ్ల మందులు, ఇతర వ్యయం పెరగడంతో నారుమళ్ల నుంచి నూర్పిడి పూర్తయ్యే నాటికి ఎకరా వరి సాగుకు రూ.40 వేలు పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. మొంథా తుఫాను ప్రభావంతో ఖరీఫ్‌లో సాగు చేసిన వరి పంట దిగుబడులు గణనీయంగా తగ్గిపోయాయి. తుఫాను ఈదురుగాలులు వర్షానికి నేలవాలిన వరి కంకులు పూర్తి స్థాయిలో పాలుపోసుకోలేదు. తప్పుతాలు ఎక్కువగా వస్తోంది. ఎకరాకు 75 కిలోల బస్తాలు 33 సగటు దిగుబడులు రావాల్సి ఉండగా 18 నుంచి 26 బస్తాల మధ్య దిగుబడి వస్తోంది. 17 తేమశాతం ఉన్న ఏ గ్రేడ్ ధాన్యం బస్తాకు కనీస మద్దతు ధర రూ.1791.75 కామన్ రకానికి రూ.1776.75గా ప్రభుత్వం ధర నిర్ణయించింది. మొంథా తర్వాత వాతావరణం అనుకూలించకపోవడంతో యంత్రాలతోనే అత్యధిక మంది రైతులు నూర్పిడి చేస్తున్నారు. తేమశాతం తగ్గేందుకు ధాన్యాన్ని ఆరబెట్టుకునే పరిస్తితి లేక బస్తా రూ.1500 నుంచి రూ.1550 మధ్య విక్రయిస్తున్నారు. 18 బస్తాలు దిగుబడి వచ్చిన రైతుకు ఎకరాకు రూ. 27

వేలు ,26 బస్తాలు దిగుబడులు వచ్చిన రైతుకు 39 వేలు మాత్రమే వస్తోంది. రైతులకు రెక్కల కష్టం మిగలకపోగా పంట సాగు చేసిన రైతు ఎకరాకు రూ. 13 వేల నుంచి వెయ్యి వరకు నష్టపోతున్నారు. అన్నదాతలు రబీలో రెండో పంట నష్టాలను పూడ్చుతుందని రైతులు ఆశలు పెట్టుకున్నారు. ఖరీఫ్‌లో వరి మాగాళుల్లో అత్యధిక విస్తీర్ణంలో రబీలో రెండో పంటగా ఆరుతడి పంటలు ఆపరాలు, మొక్కజొన్న సాగుకు ఉపక్రమించారు.

దాళ్వా సాగు ఆశలపై నీళ్లు

జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా చౌడు భూములున్నాయి. ఈ భూముల్లో వరికి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలను సాగుకు అవకాశం లేదు. గతంలో ఈ భూముల్లో దాళ్వాసాగు చేసేందుకు ప్రభుత్వాలు నీరు విడుదల చేశాయి. 2020-21 సీజన్‌లో చివరగా లక్ష 2 వేల 106 ఎకరాల్లో దాళ్వా వరి సాగు చేశారు. తర్వాత కాలంలో చౌడు భూముల రైతులు ఒకపంటతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. అప్పటి నుంచి ప్రతి ఏటా రెండో పంట లేకపోవడంతో ఎకరాకు సగటున రూ. 15 వేలు రైతులు ఆదాయాన్ని కోల్పోతున్నారు. అత్యధిక విస్తీర్ణంలో చౌడు భూములున్న పెడన నియోజకవర్గంలోని బంటుమిల్లి, పెడన మండలాల రైతులు దాళ్వా సాగుకు డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. ఈ సీజన్‌లో దాళ్వాకు నీరు ఇచ్చి మొంథా దెబ్బకు నష్టపోయిన రైతులకు ఊరట ఇస్తుందని ఆశించారు. నవంబర్ మొదటి వారం వరకు కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో ఎగువ కురిసిన వర్షాలకు శ్రీశైలం, సాగర్, పులిచింతల ప్రాజెక్టులు నిండా నీరున్నాయి. సాకులు చెప్పి ఈ సీజన్‌లోనూ దాళ్వా సాగుకు నీరు విడుదల చేయలేమని ప్రభుత్వం చెప్పడంతో ఖరీఫ్ నష్టాన్ని పూడ్చుకోలేని పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు.

డిఎస్ఆర్‌వి ప్రసాద్

అలరించిన కచేరీ

విజయవాడ : "మోహన్ కృష్ణ ఆర్ట్స్" ఆధ్వర్యంలో శనివారం రాత్రి గాంధీనగర్ కౌతా పూర్ణానందం కళావేదికపై "ప్రియా ప్రియతమా రాగాలు" మకుటంతో సినీ సంగీత కచేరీ హాయిగా సాగింది. ఆశయ్య (టీం లీడర్) నిర్వహణలో- రసూల్ బాబు, లక్ష్మణ్ నాయక్, ఫిరంగి రవి, సుమలత, రూపాశ్రీ, సుకన్య, రంజాన్ బీ తదితర ఔత్సాహిక గాయనీ గాయకులు- సుప్రసిద్ధ సినీ గాయకుడు "మనో" పాటలు పాడి ప్రేక్షకుల్ని రంజింప చేశారు.

జెఎన్ఎన్‌యుఆర్‌ఎం ఇళ్లు కేటాయింపు

ప్రజాశక్తి-విజయవాడ : పాత గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఉన్న ఆక్రమణలు తొలగించి, అక్కడ నివసిస్తున్న వారికి జెఎన్ఎన్‌యుఆర్‌ఎం ఇళ్లను కేటాయించారు. శనివారం ఉదయం విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని నూతన భవనంలో వారికి కేటాయించిన ఇళ్ల వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత మాట్లాడుతూ.. పాత గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద, కాలువ గట్ల దగ్గర ప్రమాదకరమైన ప్రదేశంలో నివసిస్తున్న వారి ఆక్రమణలు తొలగించి, వారికి సురక్షితమైన ఇళ్లను కేటాయించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గతంలో ఆదేశించారు. వారి ఆదేశాలను అనుసరిస్తూ పట్టణ ప్రణాళిక సిబ్బంది అక్కడి ఆక్రమణలను తొలగించారు, వారు సమర్పించిన నివేదిక ఆధారంగా వారికి జాయింట్ డైరెక్టర్ అమత్ డాక్టర్ లత, ఇళ్లు కేటాయింపు కొరకు సంబంధిత కార్యాలయాలతో సమన్వయం చేసుకొని, ఇళ్లను కేటాయించారు.

సిడిఎస్ఎల్ నూతన ఆవిష్కరణలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (సీడీఎస్-ఎల్), కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించే దిశగా విద్యార్థుల కోసం వినూత్నంగా తొలి ఐడియాథాన్‌ను ఆవిష్కరించిందని సంస్థ ప్రతినిధి కె.లలిత్ కుమార్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఫ్లాగ్‌షిప్ సీడీఎస్ఎల్ యాన్యువల్ రీఇమేజిన్ సింపోజియం 3వ ఎడిషన్ కింద రీఇమేజిన్ ఐడియాథాన్‌కి శ్రీకారం చుట్టిందని తెలిపారు. మార్కెట్లను మరింత సమ్మిళితత్వమైనవిగా, మరింత మంది ఇన్వెస్టర్లు పాలుపంచుకునే విధంగా మార్చే దిశగా రూపొందించారని అన్నారు. యువ ఆవిష్కర్తలను ప్రోత్సహించే ప్రయత్నాల్లో సీడీఎస్ఎల్ కూడా భాగస్వామిగా మారిందని తెలిపారు.

6న ఎపి ఎన్‌జిఒ జగ్గయ్యపేట యూనిట్ ఎన్నికలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ పశ్చిమ కృష్ణా పరిధిలోని జగ్గయ్యపేట తాలూకా యూనిట్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేశామని, ఈ నెల 29న నామినేషన్లను స్వీకరిస్తామని, డిసెంబర్ 6న ఎన్నికలు నిర్వహిస్తామని పశ్చిమ కృష్ణా ఉపాధ్యక్షులు, ఎన్నికల అధికారి జి.రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపి ఎన్‌జిఒ జగ్గయ్యపేట తాలూకా యూనిట్‌కు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఒక అధ్యక్షుడు, ఒక సహ అధ్యక్షుడు, మూడు ఉపాధ్యక్షులు, ఒక కార్యదర్శి, మూడు సంయుక్త కార్యదర్శులు, ఒక మహిళ కార్యదర్శి, ఒక కోశాధికారి కలిపి మొత్తం 11 పోస్టులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 25న ఓటర్ల తుది జాబిత విడుదల చేయడం జరుగుతుందని, 29న ఉదయం 10 నుండి 12:30 గంటల వరకు పోటీ చేసే అభ్యర్థుల నుండి నామినేషన్ల పత్రాలను స్వీకరిస్తామన్నారు. అనంతరం 1 గంటకు నామినేషన్లను పరిశీలించి అర్హత గల అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు. మధ్యాహ్నం 3 గంటలలోపు నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా నిర్ణయించడం జరిగిందని, ఉపసంహారణ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థులు ఒక్కొక్క పోస్టుకు ప్రతి నామినేషన్‌కు రూ.300 చొప్పున నామినేషన్ రుసుము కింద చెల్లించాలని, చెల్లించిన రుసుము తిరిగి ఇవ్వబడదని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు సహాయ ఎన్నికల అధికారిగా విజయవాడ నగర కార్యదర్శి ఎస్ కె. నజీరుద్దీన్, పశ్చిమ కష్ణా యూనిట్ సహా అధ్యక్షులు వి.వి. ప్రసాద్లు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరిస్తారని ఎన్నికల అధికారి తెలిపారు.

జానపద నృత్యాలు అదరహో...

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : దేశ విదేశాల్లో లెక్కకు మించిన అద్భుత ప్రదర్శనలతో ప్రఖ్యాతిగాంచిన అంతర్జాతీయ జానపద నృత్య కళాకారుల ప్రదర్శనలు తిలకించే అవకాశం కల్పించింది సిద్ధార్థ అకాడమీ సాంస్కృతిక సంస్థ "ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం". ప్రతిభావంతులతో సాంప్రదాయ కళారూపాలు ప్రదర్శింపజేయడం "సిద్ధార్థ" ఆనవాయితీ. శనివారం రాత్రి సిద్ధార్థ ఆడిటోరియంలో వివిధ రాష్ట్రాల జానపద నృత్య ప్రదర్శనలు, కొన్ని పౌరాణిక, సామాజిక అభ్యుదయ అంశాల నృత్యాలు ఉత్తేజపూరితంగా జరిగాయి. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ (విశాఖ), పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాల పేరెన్నికగన్న నృత్య కళాకారులు పాల్గొన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ప్రదర్శనలు సాగడం ప్రత్యేకత. అంతర్జాతీయంగా బహు భాషా నత్యాలను విజయవంతంగా ప్రదర్శిస్తున్న ఆర్.నాగరాజు పట్నాయక్ దర్శకత్వంలో "స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ - విశాఖ" వారు వివిధ జానపద నత్యాలతో కనువిందు చేశారు. డి.లక్ష్మి, స్నేహిత, ఎస్.జోషిత, బి.పూజిత చందన, వై.ఇందిర, బి.గీతిక, బి.అంజలి. పి.అప్పలనాయుడు నత్య రీతులు ప్రేక్షకుల్ని ఆనంద డోలికల్లో ముంచెత్తాయి. 'రిథమ్ డ్యాన్స్ అకాడమీ' (పశ్చిమ బెంగాల్)కు చెందిన అంతర్జాతీయ ప్రఖ్యాత యువ నృత్య దర్శకులు 'కళాజీవ' అమిత్కర్, 'కళాజీవ' రాకేష్ ముఖి రూపొందించిన బెంగాల్ గ్రామీణ ప్రజల జీవన విధానాన్ని చాటి చెప్పే జానపద నత్యాలు- ఛత్తీస్గఢ్, గుజరాతీ జానపద నత్యాలు.. దుర్గాదేవి వైభవాన్ని చాటి చెప్పే శాస్త్రీయ నత్యాన్ని కూడా ప్రదర్శించడం విశేషం. "ట్రైబల్ అండ్ ఫోక్ ఆర్ట్ సెంటర్" (ఒడిశా) వారు 'వరల్డ్ కల్చర్ అండ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్' ఉపాధ్యక్షులు పండా దర్శకత్వంలో సంబల్ పురి గిరిజన, జానపద.. ఒడిశా గ్రామీణ సాంప్రదాయ నృత్యాలు.. ఒడిశా గిరిజనుల శుభకార్యాలతో ఆత్మీయత, అనురాగాలను పంచుకున్న విధానాన్ని తెలియజేసే ప్రదర్శనలిచ్చిన యువ కళాకారుల్ని- పెద్ద సంఖ్యలో హాజరైన ప్రేక్షకులు పదే పదే హర్షధ్వానాలతో అభినందించారు.

వాయుసేనలో కెరీర్ అవకాశాలపై అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : భారత వాయుసేనలో కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు శనివారం తిరువూరు శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధానవక్త వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీ విద్యార్థులకు అగ్నివీర్, వాయుసేనగా నియామక ప్రక్రియ, అర్హతలు, శిక్షణ విధానం, వాయుసేనలో ఉన్న కెరీర్ అవకాశాల గురించి వివరించారు. విద్యార్థులకు నియామక ప్రక్రియపై ఆడియో, విజువల్ ప్రదర్శన ద్వారా అందించారు. అర్‌డిఓ కె.మాధురి భారత వాయుసేనలో చేరి దేశ సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు, కార్యదర్శి ఊటుకూరు సుబ్రమణ్యాం, ఏవో ఎం.కిషోర్, తహశీల్దార్ వై.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ చెస్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని మేరీ స్టెల్లా కళాశాల ఆడిటోరియంలో శనివారం ఎకరేన్ ఇంటర్నేషనల్ చెస్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరుగనున్న పోటీలను శాప్ మేనేజింగ్ డైరెక్టర్ భరణి ప్రారంభించారు. విజయవాడ నగరంలో అంతర్జాతీయ చెస్ పోటీలు నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభిన్నదించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఎకోరేం అడ్వైజర్ సిహెచ్ స్నిగ్ధ, స్టెల్లా కాలేజ్ కరస్పాండెంట్ సిస్టర్ లీనా క్వాడ్రస్, స్టెల్లా కాలేజీ ప్రిన్సిపాల్ సిస్టర్ జి.ఇన్నాసమ్మ, స్టెల్లా కాలేజ్ కోచ్ రాజకుమార్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ కేవి శర్మ, ద్రోణాచార్య అవార్డు గ్రహీత కోనేరు అశోక్ పాల్గొన్నారు. ఈ టోర్నీకి దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీల్లో రెండు రౌండ్లు ముగిసేసరికి అనసీయ చింత (ఆంధ్రప్రదేశ్), రెడ్డి సాత్విక్ (ఆంధ్రప్రదేశ్), గూడూరి లక్షణ (తెలంగాణ) ముందంజలో ఉన్నారని చీఫ్ ఆర్బిటర్ జీవి కుమార్ తెలియజేశారు.

పిడిఎస్‌పై నిరంతర పర్యవేక్షణ : జెసి

ప్రజాశక్తి-విజయవాడ : అత్యంత ప్రతిష్టాత్మక ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని.. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జేసీ ఇలక్కియ హెచ్చరించారు.జేసీ ఇలక్కియ శనివారం కలెక్టరేట్‌లో పౌర సరఫరాల శాఖ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా తనిఖీలతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలపై చర్చించారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసినా, రవాణా చేసినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఫోర్టిఫైడ్ బియ్యాన్ని వివిధ మార్గాల్లో సేకరించి కోళ్ల ఫారాల్లో, చేపల చెరువుల్లో ఉపయోగించడం, రీసైక్లింగ్ చేయడం చట్ట వ్యతిరేక చర్యలని పేర్కొన్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ తరలింపుపై గట్టి నిఘా ఉంచి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ.పాపారావు, సహాయ పౌర సరఫరాల అధికారులు, డిప్యూటీ తహసీల్దార్లు, చెకింగ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.